

8లో...

## మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దాలి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 01, అక్టోబర్ 2022 16 పేజీలు

## అడ్డదారిలో.. ఆరోగ్యశ్రీ

### నిబంధనలకు పాతర





అవినీతి జాతర

పారామెడికల్ స్టాఫ్‌తోనే నిర్వహణ

సర్టిఫికెట్లు తనిఖీచేస్తే అక్రమాలు వెలుగులోకి

ప్రజారోగ్యంతో చెలగాటం

వైద్యఆరోగ్యశాఖ నిద్రావస్థ

కొరవడిన కనీసం పర్యవేక్షణ

జిల్లాలో ఆరోగ్యమాఫియా

2 లో..

ప్రజారోగ్యాన్ని అడ్డంపెట్టుకొని అడ్డగోలుగా సాగిస్తున్న ప్రయివేట్ వైద్యశాలలపై వైద్యఆరోగ్యశాఖ అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో జిల్లాలో వైద్య మాఫియా రాజ్యమేలుతోంది. ప్రయివేట్ వైద్య శాలల పనితీరుపై జిల్లా వైద్యశాఖ కనీసం పట్టించు కునే పరిస్థితి లేకపోవడంతో ఇక్కడ అక్రమాలు రాజ్య మేలుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించబడుతున్న వైద్యశాలలు కేవలం అవినీతి అధికారులకు మామూళ్ళు పంచుతూ తప్పిం చుకుంటున్న దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. ప్రధానంగా జిల్లాలోని కొన్ని ఆరోగ్యశ్రీ వైద్యశాలలు అక్రమా ర్కుల సొంత ఎజెండాతోనే నిర్వహించబడుతున్నా అడిగేదిక్కే లేకుండా పోయింది.

క్రైంబ్యూరో భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్త

జిల్లాలో వైద్యమాఫియా రాజ్యమేలుతోంది. ప్రజల ఆరోగ్యమే పెట్టుబడిగా కొన్ని వైద్యశాలల్లో సాగుతున్న అరాచకచర్యలు, అడ్డగోలు వ్యవహారాలపై పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడు. దీంతో వైద్యశాలల్లో సాగుతున్న అనైతికమైన తంతుకు అడ్డేలేకుండా పోతోంది. దీంతో భద్రాద్రి జిల్లాలోని అనేక ప్రయివేట్ వైద్యశాల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు మచ్చుకు కూడా కనిపించని



2లో...

## రాష్ట్రంలోనే ఖమ్మంకు.. పెద్దపీట

ఒక్క నియోజకవర్గానికే 70 కోట్లు

కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పేదింట ఆడబిడ్డలకు వరం

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

రఘునాథపాలెం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డలకు వరంగా మారిందని, రాష్ట్రంలోనే ఖమ్మం నియోజకవర్గానికి ప్రభుత్వం ఈ పథకం కింద పెద్ద పీట వేసిందని, ఒక్క ఖమ్మంకు ఇప్పటి వరకు రూ. 70 కోట్లు ఇవ్వడం దేశంలో ఎక్కడా లేదని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి నియోజకవర్గంలోని పేదలకు మంజూరైన ఈ చెక్కులను మంత్రి స్వయంగా అందజేశారు. నేటి వరకు 7451 చెక్కుల ద్వారా రూ. 69.573 కోట్ల రూపాయలు విడుదల నియోజకవర్గ ప్రజల అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఖమ్మంవిడిఓస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఖమ్మం



16లో...

## దళితబంధు పథకంతో ఆర్థికంగా ఎదగాలి

- మణుగూరు మండలంలో దళితబంధు యూనిట్లను ప్రారంభించిన ప్రభుత్వవిప్ రేగా



## రైతు పక్షపాతి తెలంగాణ ప్రభుత్వం

ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

8లో...

## నిందితుల అరెస్ట్

2 లో..



28 చోరీ కేసుల్లో రూ. 40 లక్షల విలువ చేసే సొత్తు రికవరీ

వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్

ఖమ్మం క్రైం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

కొంత మంది వ్యక్తులు ముస్తఫానగర్ నివాస ప్రాంతంలో అనుమానస్పదంగా తిరుగుతున్నట్లు అందిన విశ్వసనీయ సమచాఆరం మేరకు శుక్రవరం సుమారు 9 గంటలకు ఖమ్మం వన్‌టౌన్, సీసీఎస్ పోలీసులు ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని విచారించినట్లు పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. పోలీస్



# అడ్డదారిలో 'ఆరోగ్యశ్రీ'

**(మొదటి పేజీ తరువాయి..)**

పరిస్థితి నెలకొంది. వైద్యఆరోగ్యశాఖలోని అవినీతి అధికారుల పనితీరు ప్రయివేట్ దందాకు సహకారంఅందించే రీతిలో ఉండటంతో ఆశాఖ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రయివేట్ ఆసుపత్రులపై కనీసం కన్నెత్తిచూడని అవినీతి వైద్యఆరోగ్యశాఖకు ముడుపుల రూపంలో భారీగానే నజరానాలు అందుతుండటంతో సదరు అవినీతి అధికారులు వైద్యమాఫియాకు సలాంచేస్తున్న దుస్థితి జిల్లాలో నెలకొందనే భావన సర్వత్రావ్యక్తమౌతోంది.

**ఆరోగ్యశ్రీలో అంతా మాయే...**

జిల్లా వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల్లో కొన్ని వైద్యశాలల్లో నిబంధనలకు పాతర వేస్తున్నారు. ఆరోగ్యశ్రీ పథకం ప్రమాణాలకు విరుద్ధంగా నడుస్తున్న వైద్యశాలలపై సరైన పర్యవేక్షణ లేని కారణంగా అక్కడ అంతా అడ్డదారిలోనే వ్యవహారాలు నడుస్తూపోతున్నాయి. పలు ఆరోగ్యశ్రీ వైద్యశాలల్లో పారామెడికల్ స్టాఫ్‌తోనే నడిపిస్తున్నారు. సర్టిఫైడ్‌స్టాఫ్‌తోనే వైద్యశాలలు నిర్వహించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా నడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడంలేదట. ఆరోగ్యశ్రీ ఉన్న వైద్యశాలల్లో జిఎన్‌ఎం, జనరల్ నర్సింగ్, బిఎస్సీనర్సింగ్ చేసిన వారిని నియమించకుండా కేవలం వారి సర్టిఫికెట్లు మాత్రం దగ్గర ఉంచుకొని తనిఖీలకు వచ్చిన సమయంలో చూపిస్తూ పబ్బంగడిపేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎమర్జెన్సీ చికిత్సల్లో సైతం పారామెడికల్ స్టాఫ్‌నే వినియోగిస్తూ , జనరల్ నర్సింగ్, బిఎస్సీనర్సింగ్‌స్టాఫ్ నియామకానికి మంగళంపాడుతున్న పరిస్థితి ఉంది. ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల్లో జీతభత్యాలు చెల్లించే విషయంలోనూ నిబంధనలు పాటిస్తున్న పరిస్థితి లేదనే ఆరోపణలు ఉన్నాయి. ల్యాబ్‌లో ఇన్వెస్టిగేషన్‌కు సంబంధించి బయోకెమిస్ట్రీ మైక్రోబయాలజీ డిపార్ట్‌మెంట్‌వాళ్ళు ఉండాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా వాళ్ళు లేకుండానే కొన్ని వైద్యశాలల్లో డిఎల్‌ఎంటి, డిఎస్‌ఎంఎల్‌టిలనే నియమించుకొని మమ అనిపిస్తున్నారు. ఆరోగ్యశ్రీ లాంటి వైద్యశాలల్లో తప్పనిసరిగా పేతాలజిస్టు బయోకెమిస్ట్రీ మైక్రోబయాలజిస్టు ఉండాలనే నిబందనను అసలు పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. అర్హతలేని వారితో అడ్డగోలుగా వైద్యంచేస్తూ పోతున్న వైద్యశాలలపై జిల్లా వైద్యఆరోగ్యశాఖ పట్టించుకోక పోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. వైద్యశాలల నిర్మాణాలకు సంబందించిన బ్లూప్రింట్‌కు విరుద్దంగానే కొన్ని నిర్మించడం విశేషం. ఎమర్జెన్సీ వైద్యశాలల్లో సెట్‌బ్యాగ్స్ ఉండాల్సి ఉండగా అందుకు విరుద్దంగానే పలు వైద్యశాలలు ఉన్నాయి. ఓపెన్‌ప్లేస్ కూడా లేకుండా అంబులెన్స్‌లు తిరిగే స్థలంకూడా లేకుండా వాటిని రహదారులపైనే ఆపే వైద్యశాలలకు సైతం ఆరోగ్యశ్రీ అనుమతులు రావడంవెనక ఆంతర్యమేమిటో అనేది ఇట్టే అర్ధంఅవుతోంది. ఇలా చెప్పుకుంటూపోతే జిల్లాలో కొన్ని ఆరోగ్యశ్రీ వైద్యశాలలు పూర్తిస్ధాయిలో నిబందనలకు విరుద్దంగా సాగుతున్నా అధికారులు పట్టించుకోక పోవడం విశేషం. జిల్లా వైద్యఆరోగ్యశాఖలో నిజాయితీపరులైన అధికారులు ఉంటే ఆరోగ్యశ్రీ ఆసుపత్రులను చిత్తశుద్దితో తనిఖీలు చేస్తే అనేక అక్రమాలు వెలుగుచూసే అవకాశాలు ఉంటాయి.



## రాష్ట్రంలోనే ఖమ్మంకు పెద్దపీట

**(మొదటి పేజీ తరువాయి..)**

నియోజకవర్గ పరిధిలో మంజూరైన 54 కార్పొరేషన్, 62 రఘునాథపాలెం మండలంలో మొత్తం 116 చెక్కులకు గాను రూ. 1.16 కోట్ల విలువైన చెక్కులను మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి మంత్రి పువ్వాడ స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. నిరుపేదలకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లకు ఈ పథకాలు వరంగా మారాయన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయనిపేర్కొన్నారు. రైతబందు, రైతుభీమా, 24 గంటల కరెంట్, కళ్యాణలక్ష్మి, షాదిముబార్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ఎన్నడూ ఆగలేదని, కరోనా లాంటి విపత్కరమైన పరిస్థితుల్లో కూడా నిర్విరామంగా కొనసాగించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలన్నదే సిఎం కేసీఆర్ కోరిక అని తెలిపారు. మహిళలు కళ్యాణలక్ష్మి డబ్బులు వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని సూచించారు.

# నిందితుల అరెస్ట్

**(మొదటి పేజీ తరువాయి..)**

కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిందితులతో పాటు వారి వద్ద స్వాధీనం చేసుకున్న ఆభరణాలు, నగదువివరాలను పోలీస్ కమిషనర్ వెల్లడించారు. నిందితులు సూర్యాపేట జిల్లా కాగిత రామచంద్రపురం గ్రామానికి చెందిన నూకమళ్ళ నాగేంద్రబాబు, పప్పుల రాజ్‌కుమార్ అలియాస్ పండు, అదే గ్రామానికి చెందిన స్నేహితులు బాదే నాగేంద్రబాబు, మండల అశోక్, బాణాల ముత్యాలు, చింతమళ్ళ వెంకన్న, కులకులపల్లి మహేష్‌తో పాటు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన తెలగమల్ల వెంకటేశ్వర్లు అలియాస్ రవిలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. జల్సాలకు అలవాటు పడిన నిందితులు ఎలాగైనా డబ్బులు సంపాధించాలనే ఉద్ధేశ్యంతో నేర ప్రవృత్తి ఎంచుకొని పలు చోట్ల దొంగతనాలకు పాల్పడినట్లు పేర్కొన్నారు. దొంగతనం చేసిన బంగారాన్ని కొన్న జ్ఞానేశ్వరి బంగారం దుకాణం గాంధీచౌక్, ఖమ్మంకు చెందిన ఎలబోయిన కృష్ణ కూడా నిందితుడు. ఖమ్మం నగరంలో (27) సూర్యాపేటలో (01) మొత్తం (28) ఇళ్లలో బంగారం, వెండి ఆభరణాలు, ఇతర వస్తువులు దొంగతనం చేసినట్లు పోలీసుల విచారణలో నిందితులు వెల్లడించారని పోలీస్ కమిషనర్ తెలిపారు. దొంగిలించిన డబ్బుతో ఎ1, ఎ2 నిందితులు నూకమళ్ళ నాగేంద్రబాబు, పప్పుల రాజ్‌కుమార్ అలియాస్ పండు అనే వ్యక్తులు గోవా, విశాఖపట్టణం ప్రాంతాలు తిరుగుతూ విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారని తెలిపారు. ఎ1 నిందితుడు నూకమళ్ళ నాగేంద్రబాబు వృత్తిరీత్యా డ్రైవర్ కావడంతో ఖమ్మంలో ప్రముఖ వైద్యుడు వద్ద కొంతకాలం పనిచేస్తూ తన సమీప బంధువు అయిన పప్పుల రాజ్‌కుమార్ అలియాస్ పండుతో కలిసి ఖమ్మం నగరంలోని ముస్తఫానగర్‌లో ఓ ఇల్లు అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నారు. ఇటీవల డాక్టర్ వద్ద డ్రైవర్ ఉద్యోగం వదిలేసి బయట యాక్టింగ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో తన స్నేహితులైన ఏడుగురితో కలిసి అప్పుడప్పుడు తన నివాసంలో మద్యం సేవించడం, జల్సా అవసరాల కోసం నేర ప్రవృత్తి ఎంచుకొని చోరీలకుక పాల్పడుతున్నారని తెలిపారు. గత రెండేండ్లుగా ఖమ్మం వన్‌టౌన్ (15), ఖమ్మం ఖానాపురం హావేలి (10), ఖమ్మం టూటౌన్ (02), సూర్యాపేట జిల్లా అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో (01) మొత్తం 28 ఇళ్లలో చోరీలు చేశారని తెలిపారు. దోచుకున్న చోరీ సొత్తును విక్రయించగా వచ్చిన సొమ్ముతో విలాసవంతమైన జీవితాన్ని గడిపేవారని తెలిపారు. స్వాధీనం చేసుకున్న చోరీసొత్తు నిందితుల నుంచి 638 గ్రాముల బంగారు నగలు, 2 కేజీల వెండి, 10 ఎల్‌ఇడి టివీలు, 03 గ్యాస్ సిలిండర్లు, బంగారం వెండి విలువ సుమారు రూ.40 లక్షల వరకు ఉంటుందన్నారు. బంగారం, వెండి నగలను రికవరీ చేసినట్లు తెలిపారు. పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఆదేశాల మేరకు నిందితులను పట్టుకొని, చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్న ఏసీపీ సిసిఎస్ టి. రవి, ఏసిపి ఆంజనేయులు, సిసిఎస్ సిఐ ఎన్. మల్లయ్య స్వామి, పి. నవీన్, వన్‌టౌన్ సిఐ చిట్టిబాబు, ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

## పివోడబ్ల్యూ 7వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**రఘునాథపాలెం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**

అక్టోబర్ 8,9 తేదీలో నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగే ప్రగతిశీల మహిళా సంఘం (పివోడబ్ల్యూ) 7వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వేసిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం రఘునాథపాలెం మండలం వేపకుంట్లలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పివోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి సిహెచ్ శిరోమణి మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో అక్టోబర్ 8న మధ్యాహ్నం 1 గంటలకు ప్రదర్శన, 2 గంటలకు బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సభలో ప్రముఖ సామాజిక విశ్లేషకులు దేవి, సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.రమ, చంద్ర అరుణలు ప్రసంగిస్తారన్నారు. 9న శాస్త్రవేత్త చందన చక్రవర్తి ప్రారంభోత్సవం చేస్తారని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలుజరగుతున్నాయని, వాటిని అరికట్టడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పివోడబ్ల్యూ జిల్లా నాయకులు ఆవుల మంగతాయి, బి ఝాన్సీ, మాలోత్ పద్మ, చెన్నబోయిన రేణుక, బాలిన రమాదేవి, చెక్కల నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## అన్నదానాన్ని ప్రారంభించిన కర్నాటి కృష్ణ

**కార్పొరేషన్ ప్రభాతవార్త, సెప్టెంబర్ 30:**

శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలని 41వ డివిజన్‌లోని శ్రీ దాసాంజేయ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన పూజా వేదికపై శ్రీ దుర్గా అమ్మవారి సన్నిధిలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ ప్రారంభించాఉ. ఈ అన్నదాన కార్యక్రమానికి 2 వేల మంది ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమానికి ముందు అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాల్లో మంత్రి పూజలు



**-భారీ అన్నదానం ప్రారంభం**

**స్తంభాద్రి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**

శరన్నదేవి నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని వివిధ రూపాల్లో దర్శనం ఇచ్చిన అమ్మవారిని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శుక్రవారం దర్శించుకొని పూజలు చేశారు. నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం గనరం పరిధిలోని 7వ డివిజన్ టేకులపల్లి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు అందుకున్నారు. ఈ ఆలయం నందు కొలువు దీరిన అమ్మవారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ అన్నదానాన్ని మంత్రి ప్రారంభించారు. దేవీ నవరాత్రుల ఉత్సవ కమిటీ నిర్వాహకులు చిలకల వెంకటనరయ్యతో, దాతల సహకారంతో పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## దేశ ఆర్ధికాభివృద్ధికి ప్రధమ కొలమానం వ్యవసాయం

**జిల్లా కలెక్టర్ కె. శశాంక**

**మహబూబాబాద్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్తః**



స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి దేశాభివృద్ధికి ప్రధమ కొలమానమని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో పంటకోత ప్రయోగాలపై వ్యవసాయ, వ్యవసాయేతర విస్తరణాధికారులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ పంటకోత ప్రయోగాలపై వృత్తి పరంగా సమగ్ర పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని, దేశ ఆర్ధిక ప్రగతి కొలమానంలో వ్యవసాయ శాఖ భాగస్వామ్యం ప్రధానమని అన్నారు. పంట దిగుబడి అంచనా పద్దతులు, ప్రయోగాల ప్రణాళిక, దశలవారీగా పంటకోత ప్రయోగాలు, డేటా ఎంట్రీ సర్వే యాప్ పట్ల మరియు తదితర అంశాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఛత్రునాయక్, ముఖ్య ప్రణాళికాధికారి సుబ్బారావు, ఉద్యానవనాధికారి సూర్యనారాయణ, ఏడీఏలు, ఏవోలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొడవటిమెట్ల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

*తల్లాడ, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30*

మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్‌కోరారు. శుక్రవారం మండల పరిదిలోని కొడవటిమెట్లలోని ప్రాథమిక పాఠశాల మరమ్మత్తు పనులను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా పరిషత్ సిఇఓ వి.వి. అప్పారావు, జిల్లా విద్యాశాఖాదికారి ఎస్ యాదయ్యతో కలసి పాఠశాల చుట్టు కలియతిరిగారు. అనంతరం మాట్లాడుతూ రూ. 6.5 లక్షల అంచనాలతో పాఠశాల మరమ్మత్తులతోపాటు టాయిలెట్స్, విద్యుత్, కాంపౌండ్ వాల్ పనులు చేపట్టడం జరిగిందని ప్రస్తుతం పాఠశాలకు



సెలవులు కావడంతో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎఇ నాగేషును ఆదేశించారు. ఈ కార ్యక్రమంలో తాహశీల్దార్ జి శ్రీలత, ఎండివో బి రవీంద్రారెడ్డి, ఎంపివో కె శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు

## పురుగుమందు తాగి వృద్ధుడి మృతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని నారాయణరావుపేట గ్రామానికి చెందిన కొమరం వీరస్వామి (69) అనే వృద్ధుడు అనారోగ్య కారణాలతో జీవితంపై విరక్తిచెంది పురుగుల మందు సేవించి శుక్రవారం మృతిచెందాడు. మృతుడి కుమారుడు వెంకటేష్ స్థానిక పోలీసు స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి. తన తండ్రి వీరస్వామి చాలా కాలంగా మోకాళ్లనొప్పులతో బాధపడుతూ ఎన్ని మందులు వాడుతున్నా నొప్పులు తగ్గకపోవడంతో గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు సేవించాడని, అపస్మారక స్థితిలో ఉన్న తన తండ్రి వీరస్వామిని చూసి చికిత్స నిమిత్తం భద్రాచలం తరలించామని, భద్రాచలంలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతుడి కుమారుడు వెంకటేష్ ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం ఎస్సై రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం : ఎఈ

*గుండాల, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :*

నేడు విద్యుత్ మరమ్మత్తులు ఉన్నందున సరఫరాలో అంతరాయం ఉన్నట్లు ఎఈ రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఇల్లెందులో మరమ్మత్తులు శనివారం ఉన్నందున ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రమేశ్ తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా గుండాల, ఆళ్ళపల్లి మండలాలకు విద్యుత్ సరఫరా అంతరాయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

## పినపాకలో గర్భిణులకు సీమంతం



*పినపాక ప్రభాతవార్త :*

పోషణ మాస ఉత్సవాలను అంగన్వాడీల ఆధ్వర్యంలో శక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గల రైతు వేదికలో కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిధిగా ఎంపీపీ గుమ్మడి గాంధీ హాజరయ్యారు. పినపాక సెక్టార్ పరిధిలోని గర్భిణీ స్త్రీలకు సీమంతాలు చేశారు. అనంతరం సెక్టార్ సూపర్వైజర్ సత్యవతి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ఎదుగుతున్న పిల్లలు అంగన్వాడీ సెంటర్లలో అందిస్తున్న పౌష్ఠికాహారం, ఆరోగ్య సూచనలు పాటించాలని సూచించారు. పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు శివకుమార్, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణులు, పిల్లలు పాల్గొన్నారు.

## షాదీఖానాకు రూ.1కోటి నిధులు మంజూరు

*మణుగూరు,ప్రభాతవార్త, సెప్టెంబర్30 :*



మండలంలో ముస్లింమైనార్టీ షాదీఖానా నిర్మాణం కోసం రాష్ట్రప్రభుత్వం రూ.1కోటి నిధులు మంజూరు చేయడం పట్ల ముస్లింమైనార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు యూసఫ్‌షరీఫ్, ఇస్మాయిల్, సిరాజ్, ముస్తఫా, అబ్దుల్ రవూఫ్‌లు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. ముస్లింమైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లిం మైనార్టీల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారన్నారు. షాదీముబారక్‌తో పాటు షాదీఖానాల నిర్మాణం కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ముస్లిం మైనార్టీ షాదీఖానాకు రూ.1కోటి నిధులు కేటాయించిన సీఎం కేసీఆర్‌కు, ఇందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే, టీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వేణు రెస్టారెంట్ అధినేతకు అభినందనలు



*మణుగూరు,ప్రభాతవార్త, సెప్టెంబర్30 :*

మారుమూల ఏజెన్సీ ప్రాంతం మణుగూరులో రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ వేలాది మంది ప్రశంసలు పొందుతున్న వేణు రెస్టారెంట్‌కు ఇటీవల తెలంగాణ హోటల్స్ అసోసియేషన్ వారు ఉత్తమ రెస్టారెంట్ అవార్డు ఇచ్చి సత్కరించిన సందర్భంగా రెస్టారెంట్ అధినేత లక్కం లక్ష్మీనారాయణకు అభినందనలు జల్లు కురుస్తుంది. ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం ఆధ్వరనయంలో అభినందన సభ ఏర్పాటుచేసిన అభినందనలు తెలిపారు. అదేవిధంగా లక్కం వెంకటేశ్వర్లు, లక్కం రాము, లక్కం నాగరాజు తదితరులు లక్కం లక్ష్మీనారాయణకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. 30ఏళ్ల కష్టానికి దక్కిన అరుదైన గౌరవం దక్కిందని వారు తెలిపారు.

## గుప్త నిధులు దొరికాయి..బంగారం కావాలా అంటూ ఫోన్‌కాల్స్..

### - సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు

*మణుగూరు క్రైమ్,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*

మోసాలు చేయడంలో సైబర్ కేటుగాళ్లు ఆరితేరిపోతున్నారు. ప్రజల ఆసక్తిని ఏమరపాటును,అమాయకత్వాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఓవైపు రోజురోజుకు జనం సైబర్ క్రైమ్ పట్ల అవగాహన పెంచుకుంటుంటే సైబర్ కేటుగాళ్లు తమ రూటు మార్చారు. ఎప్పుడు వెళ్లే పద్దతుల్లో కాకుండా కొత్త కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారు. ఇప్పటికే మనందరికి తెలిసిన గూగుల్ పే,పేటీమ్,యూపీఐ పేమెంట్స్ కాకుండా కొత్త పద్దతికి తెర తీశారు. శుక్రవారం ఈ కేటుగాళ్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలోని కొంతమంది వ్యక్తులకు ఫోన్ చేసి గుప్తనిధులు దొరికాయంటూ డబ్బులు ఇస్తే బంగారం ఇస్తామంటూ టకరి సైబర్‌కేటుగాటు మాయ మాటలు చెప్పడంతో అనుమానం వచ్చిన సదరు వ్యక్తి కాల్ కట్ చేశారు. మరలా కాల్ చేయగా..ఫోన్ ఆఫ్ వచ్చిందని ప్రభాతవార్తకు సదరు వ్యక్తి తెలియచేశారు. మరో చోట పార్సిల్ వచ్చింది అంటూ.. మీ అడ్రస్ ఎక్కడ అంటూ ప్రశ్నించాడు. అయితే తానేమీ ఆర్డర్ పెట్టలేదని,తనకు ఎందుకు డెలివరీ వస్తుందని ఆ మహిళ ప్రశ్నించగా..అయితే ఓటిపి చెప్పండి క్యాన్సిల్ చేస్తామని చెప్పడంతో సదరు మహిళ కాల్ కట్ చేశారు. ప్రజలు సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని తెలియని వ్యక్తులు కాల్ చేసి ఫలానా ఆఫర్ అనో,ప్యాకేజీ అనో,లాటరీ వచ్చిందనో చెప్పి ఓటిపి అడిగితే నమ్మి ఓటిపి చెప్పవద్దని, వాట్సాప్,మెయిల్ ద్వారా వచ్చే వెబ్‌లింక్‌లను ఓపెన్ చేయకుండా సైబర్ మోసాలపై తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని ప్రజలను పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# నేరాలు-దారుణాలు



## కడుపునొప్పి తాళలేక యువకుడు ఆత్మహత్య

*టేకులపల్లి, ప్రభాతవార్త:*



తావుర్యాతండాలో కడుపునొప్పి తాళలేక పురుగు మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం జరిగింది. టేకులపల్లి ఎస్సై భూక్య శ్రీనివాస్ కథనం ప్రకారం తావుర్యాతండాకు చెందిన బానోత్ శివ (21) పురుగు మందు తాగడంతో కుటుంబ సభ్యులు గుర్తించి కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేస్తుండగా మృతి చెందినట్లు మృతుని తండ్రి బానోత్ రాములు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా సాహితి ఫ్రెషర్స్ డే వేడుకలు






*ఇల్లెందు, ప్రభాతవార్త :*

ఇల్లెందు పట్టణంలోని సాహితీ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ రవికుమార్, డాక్టర్ కల్పన దంపతులు జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ సాహితీ జూనియర్ కళాశాల అంటే ఫలితాల బ్రాండ్ అని కొనియాడారు. గిరిజన ప్రాంతమైన ఇల్లెందులో సాహితీ జూనియర్ కళాశాల స్థాపించి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం అభినందనీయమన్నారు. విద్యా రంగంలో అపార అనుభవం ఉన్న ఎంసీ నాగిరెడ్డి, నిర్మాలాదేవి దంపతుల కృషి కళాశాల ప్రఖ్యాతికి ఎంతో ఉందని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఇంటర్ కీలకమని, జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దాని సాధన కొరకు కృషి చేయాలని సూచించారు. చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని కోరారు. డైరెక్టర్ ఎంసీ నాగిరెడ్డి వల్ల ఎంతో మంది ఉన్నత స్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు. ఆయన లాంటి గొప్ప విద్యావేత్త వద్ద చదువుకుంటున్న విద్యార్థులంతా చాలా అదృష్టవంతులని అన్నారు. జూనియర్ ఇంటర్‌లో 400కు పైగా మార్కులు సాధించిన 128 మంది విద్యార్థులకు మెమోంటోలను అందజేశారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎంసీ నాగిరెడ్డి, నిర్మలాదేవి, మార్గదర్శిని పాఠశాల ప్రిన్సిపాల్ అర్వపల్లి రాధాకృష్ణ, సాహితీ కళాశాల ప్రిన్సిపాల్ గుజ్జర్లపూడి రాంబాబు, అధ్యాపకులు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్‌లలో క్లోరినేషన్

*కామేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*





కామేపల్లి పంచాయితీ పరిధిలోని మిషన్‌భగీరధ వాటర్ ట్యాంక్‌లలో, బావులలో శుద్ధీకరణ, క్లోరినేషన్ పనులు నిర్వహించిన్నట్లు సర్పంచ్ అజ్మీరా రాందాసు నాయక్ తెలిపారు. వైద్య సిబ్బంది భాగస్వామ్యంతో నీటి తొట్లలలో నిల్వఉన్న నీటిని తొలగించిన్నట్లు తెలిపారు. అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీలలో పూడికతీత పనులు,వీధిలైట్లను ఏర్పాటు చేసిన్నట్లు వెల్లడించారు. కార్యక్రమాలను కార్యదర్శి అనిల్ కుమార్ పర్యవేక్షించారు.

### దోమల లార్వాలు పెరగకుండా జాగ్రత్తలు

ముచ్చర్ల పంచాయితీలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో నీటితొట్లలలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. మంచినీటి వనరులను శుభ్రం చేయించారు. దోమల లార్వా పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. రోడ్డుకు ఇరువైపులా నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బి.రవికుమార్,ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు,పంచాయతీ సిబ్బంది అనంతరాములు పాల్గొన్నారు.




# కలెక్టర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించిన డా.తెల్లం



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ డా.తెల్లం వెంకట్రావు శుక్రవారం జిల్లా కలెక్టర్ అనుదీప్‌ను మర్యాదపూర్వకంగా కలిసి భద్రాచలంలోని చికెన్‌మార్కెట్, సుభాష్‌నగర్ కాలనీ ప్రజలపట్టణంలోని ముఖ్యమైన పలు సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు అరికెల్ల తిరుపతిరావు, కొండిశెట్టి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, అధికార ప్రతినిది బల్లా రాంబాబు, జాయింట్ సెక్రటరి బంబోతుల రాజీవ్ ,నాగేందర్, స్థానిక చికెన్ మార్కెట్ వ్యాపారస్తులు నాదెండ్ల శ్రీనివాస్‌రావు, శివ తాటిరాజు, మల్లెల పుల్లయ్య, జలకం రత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన సదస్సు

భద్రాచలం ప్రభాతవార్త :




గిరిజన చట్టాలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. గిరిజన బాలికల హాస్టల్ నందు డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశానుసారం కోర్టు జడ్జి నీలిమ సంకల్పంతో న్యాయవాది బి.సంధ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో విద్యార్థినిలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అవలూరి సత్యనారాయణ, ఎంవి.రమణ, శివ, రాంబాబు, హాస్టల్ వార్డెన్ ద్వారక, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఆట బాలోత్సవ విజయవంతానికి అఖిలపక్షం మద్దతు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




భద్రాచలం ఏజెన్సీలో ఆట బాలోత్సవం విజయవంతానికి అఖిలపక్షం మద్దతు ఉంటుందని వివిధ రాజకీయ పార్టీ నాయకులు తెలిపారు. భద్రాద్రి ఏజెన్సీ ప్రాంతంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందిన ఉపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరగనున్న ఆట బాలోత్సవం బ్రోచర్‌ను శుక్రవారం స్థానిక తెలంగాణ విశ్రాంతి ఉద్యోగుల భవనం నందు భద్రాద్రి అఖిలపక్షం చేతులమీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బెక్కంటి మాట్లాడుతూ .. ఆట గత దశాబ్దకాలం నుండి అనేక సేవాకార్యక్రమాలు చేస్తూ జాతీయ స్థాయిలో భద్రాద్రి కీర్తిని విస్తరింపచేయడానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఆట తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటరెడ్డి మాట్లాడుతూ .. ఆట బాలోత్సవానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ప్రతి జిల్లాలో నిర్వహించడానికి ఆట ఒక ప్రత్యేక ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆట రాష్ట్ర ఉపాధ్యక్షులు నయుముద్దీన్, గౌరవ అధ్యక్షులు జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ నుండి బుడగం శ్రీనివాస్, బోగాల శ్రీనివాసరెడ్డి, తాండ్ర నరసింహారావు, నరేష్, సీపీయంపార్టీ నుండి బాల నర్సారెడ్డి, బండారు శరత్‌బాబు, టిఆర్ఎస్ పార్టీ నుండి మహాలక్ష్మి, గంగాభారతి, టిడిపీ నుండి అజీంతో పాటు తెలంగాణలోని అన్ని జిల్లాల ఆట ప్రతినిధులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన సాయి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ను కరీంనగర్‌లోని మహాశక్తి దేవాలయ ంలో బూర్గంపహాడ్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బీరక సాయి శ్రీను శుక్రవా రం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం బిజెపి పార్టీ పరిస్థితులను ఆయనకు వివరించారు.

## ధాన్యలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీమహాలక్ష్మీ అమ్మవారు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం దక్షిణం వైపు గల బ్రాహ్మణ వీధిలో శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుని శ్రీమహాలక్ష్మి అమ్మవారి మండపాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం శ్రీమహాలక్ష్మీ అమ్మవారు ధాన్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ధాన్యలక్ష్మి అలంకార తంతును మురళీకృష్ణమాచార్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారిని దర్శించుకుని కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణి, అశోక్, భార్గవ్, అనిల్, అరుణ్, సత్తి, హరీష్, రామకృష్ణ,సాయి,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ రేగాను కలిసిన చర్ల టిఆర్ఎస్ నేతలు



చర్ల, ప్రభాతవార్త ::

చర్ల టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నక్కినబోయిన శ్రీనివాస్‌యాదవ్, ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాసరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు దొడ్డి తాతారావుల ఆధ్వర్యంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా తెరాస అధ్యక్షులు, ప్రభుత్వ విప్ మరియు పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావును మణుగూరు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. చర్ల మండలంలోని సీతమ్మసాగర్ ప్రాజెక్టు వలన కోరెగడ్డ భూములు కోల్పోతున్న రైతులు, కోరేగడ్డ మీద ఆదారపడి బతుకుతున్న రైతులను నష్టపరిహారం ఇప్పించాలని, మండలంలోని దళిత టిఆర్ఎస్ కార్యకర్తలకు దళిత బందు వచ్చే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రేగా స్పందిస్తూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకుని వెళ్తానని, భద్రాచలం నియోజకవర్గంలో టిఆర్ఎస్ కార్యకర్తలుక రెండో విడత దళిత బంధు, కోరెగడ్డ రైతులకు నష్టపరిహారం వచ్చే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చర్ల టౌన్ ప్రెసిడెంట్ ముమ్మినేని సత్యసంపన్, ఉద్యమ నాయకులు పటాన్ మహ్మద్, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ పంజా రాజు, కోంబతిన రాము, రావుల కిషోర్, తడికల బుల్లెబ్బాయి, అంబోజి సతీష్, కోంగూరి సోమరాజు, గంపల రమేష్, కోంగూరి రాజా, వలేపోగు గణేష్, కొంగూరి వెంకటేశ్వరరావు, తడికల వెంకటేశ్వర్లు, కొత్తపల్లి, గోంపల్లి, మొగళ్ళపల్లి, జీ.పీ.పల్లి, ఆర్‌కొత్తగూడెం, వివిధ గ్రామాల దళిత కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యకార్మికురాలికి ఆర్థిక సహాయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

కరోనా కష్టకాలాల్లో కంటికి రెప్పలా కాపాడిన మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు సూరం రమణ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ కన్నీటి కష్టాలతో ఉండి ఆర్థిక ఇబ్బందుల్లో మంచానికే పరిమితం అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న చేయూత ట్రస్ట్ రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా తోటి పారిశుద్ధ్య కార్మికులు రూ.4వేల ఆర్థిక సహాయం చేశారు. చేయూత ట్రస్ట్ పెట్టి అతికొద్ది రోజుల్లోనే సేవా రంగంలో మండలంలోనే మంచి ఆదరణ పొందుతూ అబాగ్యులకు చేయూతనిస్తూ ముందుకెళ్తుదని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి, ట్రెజరీ జక్కిరెడ్డి మల్లారెడ్డి, వైస్‌చైర్మన్ కైఫ్ నాగిరెడ్డి, సెక్రటరి రాజేష్, సభ్యులు మూల లక్ష్మీరెడ్డి అనీఫ్, బర్ల జోషి, గంటా మస్తాన్‌రాజ్, శెనగ మల్లేష్, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాకేతపురి వర్తక సంఘం ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు

సారపాక ప్రభాతవార్త :



సారపాకలోని సాకేత పూరి ఉత్తర సంఘం ఆధ్వర్యంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాకేతపురి వర్తక సంఘం కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## హెచ్‌సీఎల్ కంపెనీలోని జాబ్‌కు ఎంపికైన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :





భద్రాద్రికొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కొత్తగూడెంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం హెచ్‌సీఎల్ కంపెనీ ఆద్వర్యంలో జరిగిన జాబ్‌మేళాకు బూర్గంపహాడ్ ఎస్‌జేపీబీఎమ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 2020 -2022 విద్యాసంవత్సరంకు చెందిన బూరుగడ్డ విష్ణుకుమార్, బిజ్జం విష్ణువర్ధన్ ఎంపికయ్యారు. హెచ్‌సీఎల్ కంపెనీ వారి యొక్క విద్యను స్టేఫాయిడ్‌ను కంపెనీ తరుపున ఇస్తుందని, ఉద్యోగ బాధతలు కూడా పూర్తిగా కంపెనీ బాద్యద వహిస్తుందని పేర్కొన్నారు. ఎంపికన విద్యార్థులను ప్రిన్సిపల్, అద్యాపక బృందం, నాన్ టీచింగ్ స్టాఫ్ అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ సంబురాలను విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను తయారు చేసి ఆటపాటలతో బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ కొళ్ళా శ్రీనివాసరావు, పలువురు అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణలో గొప్ప పండుగ ' బతుకమ్మ '

**- సిద్దారంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు -బతుకమ్మకు ప్రత్యేక పూజలచేసి మహిళలతో ఆడిపాడిన ఎమ్మెల్యే**

*సత్తుపల్లి,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:*

తెలంగాణలో సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయంగా మహిళలు బతుకమ్మ పండుగను గొప్పగా జరుపుకుంటున్నారని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి మండల పరిధిలోని సిద్దారం గ్రామంలో మండల





స్థాయిలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్య అతిధిగా హాజరై నిలువెత్తున్న ఏర్పాటు చేసిన బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. సిద్దారం క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ బతుకమ్మ సంబరాలకు మండల నలుమూలల నుంచి సర్పంచ్‌లు, అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు, మహిళలు పెద్ద ఎ త్తున బతుకమ్మలతో ఈ క్రీడా ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ గతంలో సంక్రాంతి పండుగకు అత్యంత ( ప్రాధాన్యతనిచ్చి జరుపుకునేవారని, తెలంగాణ ఏర్పాటు అయిన దగ్గరనుంచి మహిళలు పెద్ద ఎత్తున్న బతుకమ్మ పండుగను జరుపుకుంటున్నారన్నారు. జాతీయ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కృషి, పట్టుదలతో ఈ ఖండాంతరాలలో నేడు బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్నారని ఎమ్మెల్యే సండ్ర ఈ సందర్భంగా అన్నారు. తెలంగాణలో బతుకమ్మ పండుగకు ఒక ప్రత్యేకత ఉందని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన దగ్గరి నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ సంబరాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఆనాడు ఉద్యోగ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, కార్మికులు, అన్ని వర్గాలకు చెందిన వారు బతుకమ్మను ఏర్పాటు చేసుకొని సంబరాలు చే సుకునే వారని, నేడు తెలంగాణ ఏర్పడిన తరువాత ఈ పండుగకు అన్ని వర్గాలకు చెందినటువంటి మహిళలు పెద్ద ఎత్తున్న ఏకమై ఏ పండుగను ఘనంగా జరుపుకుంటున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ పండుగను సత్తుపల్లి నియోజక వర్గంలో ప్రతి మండలంలో బతుకమ్మ సంబరాలను ఏర్పాటు చేయతలపెట్టామని నేడు శనివారం పెనుబల్లి, కల్లూరు, 2న తల్లాడ,, 3న వేంసూరు మండలంలో, చివరి రోజు సత్తుపల్లిలో 30 వేల మందితో బతుకమ్మలతో పెద్ద ఎత్తున్న ర్యాలీ నిర్వహించి బతుకమ్మల నిమజ్జన కార్యక్రమాన్ని తలపెట్టినట్లు ఎమ్మెల్యే సండ్ర అన్నారు. వచ్చే ఏడాది బతుకమ్మ సంబరాలు నిర్వహించడంలో సత్తుపల్లి నియోజకవర్గానికి రాష్ట్రంలోనే ఓ ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంబరాలలో వివిధ రకాల కళాకరులు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయంగా ఉన్న జానపద గేయాలు



పాడే కళాకారులతో నిర్వహించతలపెట్టినట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కమిషన్ కోదూరి సుజాత, ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, సర్పంచ్‌లు నల్లంటి ఉదయలక్ష్మి , తుమ్మూరు సరస్వతి,, ఒగ్గు విజయలక్ష్మి, దుగ్గిరాల వాణి, కంచర్ల రమాదేవి, చెట్టుమాల రేణుకా,మందపాటి శ్రీనివా సరెడ్డి,, మందపాటి ముత్తారెడ్డి, పాకల పాటి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పాలకుర్తి సునితరాజు, మోరం పూడి అరుణ కుమారి, పిడుగు సత్యనారాయణ, నిమ్మగడ్డ కృష్ణకుమారి, టీఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్,, మోరంపూడి ప్రభాకర్, పాల్గొన్నారు.

## దారులన్నీ సిద్దారం వైపే.... బతుకమ్మలతో కళ కళలాడిన సిద్దారం

*సత్తుపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని సిద్దారం గ్రామంలో మండల స్థాయిలో శుక్రవారం ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. మండల నలు మూలల నుంచి మహిళలు భారీ స్థాయిలో సిద్దారం గ్రామానికి బతుకమ్మలతో చేరుకోవడంతో గ్రామమంతా పూలమయమైంది. ఈ సంబరాలలో పలు ప్రభుత్వశాఖల నుంచి అధికారులు, మహిళలు, సిబ్బంది, సర్పంచ్‌లు, మహిళా ప్రజా ప్రతినిధులు తరలి వచ్చి భాగస్వామ్యులైయ్యారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సిద్దారం గ్రామంలో ప్రవేశించడంతో ప్రారంభమైన సంబరాలు సుమారు 1 కి. మీటరు మేర జరిగిన ర్యాలీలో ఎమ్మెల్యే సండ్రపై పూజ జల్లులు కురిపిస్తూ భారీ బతుకమ్మలతో మహళలకు స్వాగతం పలికారు. సిద్దారం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గల క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రదేశంలో మహిళలు కోలాటాలు, నృత్యాలు, తీన్మార్ డప్పులతో " బతుకమ్మ .... బతుకమ్మ ఉయ్యాలో ..... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... చిత్తు ... చిత్తుల గుమ్మ శివుడి ముద్దల గుమ్మ బంగారు బొమ్మ " తెచ్చే ఈ వాడలోనే అంటూ తదితర పాటలతో ఆడి





పాడుతూ బతుకమ్మ వేడుకలతో సిద్దారం గ్రామంలో సంబరాలు అంబరాన్నంటాయి. మహిళలు మండల నలు మూలల నుంచి బతుకమ్మలతో పెద్ద ఎత్తున మహిళలను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందించారు. వచ్చే ఏడాది మహిళా లోకం గర్వించేలా ఈ బతుకమ్మ సంబరాలు సత్తుపల్లి ప్రాంతం పేరు మారుమ్రోగే విధంగా సత్త చాటుదామని మహిళలకు బరోసానిచ్చారు. మండల నలు మూలల నుంచి పెద్ద ఎత్తున మహిళలు బతుకమ్మలతో రావడంతో సిద్దారం గ్రామం కళ కళలాడింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కమిషన్ కోదూరి సుజాత, కల్లూరు ఏసీపీ ఎన్. వెంకటేష్, సీఐలు టి. కరుణాకర్, సీహెచ్ హనోక్, ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, సర్పంచ్‌లు నల్లంటి ఉదయలక్ష్మి , తుమ్మూరు సరస్వతి,, ఒగ్గు విజయలక్ష్మి, దుగ్గిరాల వాణి, కంచర్ల రమాదేవి, చెట్టుమాల రేణుకా,మందపాటి శ్రీనివాసరెడ్డి,, మందపాటి ముత్తారెడ్డి, పాకలపాటి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పాలకుర్తి సునితరాజు, మోరంపూడి అరుణ కుమారి, పిడుగు సత్యనారాయణ, నిమ్మగడ్డ కృష్ణకుమారి, టీఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్,, మోరంపూడి ప్రభాకర్, అధికారులు, టీఆర్ఎస్ మండల మరియు పట్టన అధ్యక్ష, కార్యదర్శులు యాగంటి శ్రీనివాసరావు, ఎస్‌కె. రఫీ, మల్లూరఉు అంకం రాజు, టీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, అనధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జాతీయ స్థాయిలో కృషి చేస్తా:

**ఐఎఫ్ డబ్ల్యూజే నేత కపిల్‌వాయి రవీందర్**

*సత్తుపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:*

ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జాతీయ స్థాయిలో ఇండియన్ పెడరేషన్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా కృషి చేస్తానని కపిలవాయి రవీంధర్ తెలిపారు. శుక్రవారం సత్తుపల్లి వచ్చిన రవీంధర్‌ను గురజ్యోతి వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తులూరి ప్రసాద్ సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్య వ్యవస్థలో ప్రజల సమస్యలను , సామాజిక రుగ్మతలను పరిష్కారం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తమ నిఘా నేత్రాల ద్వారా సమాచారం అందించి ప్రజలకు, ప్రభుత్వాలకు వారధులుగా పాత్రికేయులు పోషిస్తున్న పాత్ర ప్రశంసనీయమని ఆయన అన్నారు. గురుజ్యోతి స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహ ప్రారంభ కార్యక్రమానికి తాను హాజరయ్యాయని, చిత్తులూరితో ఉన్న వ్యక్తిగత సంబంధాలతో సత్తుపల్లికి రావడం జరిగిందని ఆయనను పాత్రికేయులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గురుజ్యోతి గౌరవ అధ్యక్షులు అయ్యదేవర శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శి ధార ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.






## శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

*ఎర్రుపాలెం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :*

జమలాపురం పుణ్యక్షేత్రంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉతనసవాలు 5వరోజుకు చేరుకున్నాయి. నేడు అమ్మవారిని శ్రీలలిత పరమేశ్వరి అమ్మవారిగా అలంకరించి భక్తులకు దర్శనం ఇచ్చినారు. శుక్రవారం ప్రాత:కాల పూజల అనంతరం గోపూజ నిర్వహించారు. నిత్యహోమంలు, అనుష్టానంలు అనంతరం శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో





భక్తులందరి చేత సామూహిక కుంకుమార్చన పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులతో పాటు జమలాపురం గ్రామానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అమ్మవారి ప్రసాదంగా కుంకుమ, శేషవస్త్రం, తీర్ధ ప్రసాదంలు ఇచ్చారు. అనంతరం అన్నపూర్ణ భవన్‌లో భక్తులందరికి విశేషంగా అన్నదానం నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ ఆద్వర్యంలో అర్చకులు, వేదపండితులు నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వహణాదికారి కె జగన్మోహన్‌రావు, వ్యవస్థాపక దర్మకర్త ఉప్పల కృష్ణమోహన్‌శర్మలు పర్యవేక్షించారు. నిత్య అన్నదానం ఆలయ పర్యవేక్షకులు బి శ్రీనివాస్ పర్యవేక్షిస్తూ, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు.

## నవరాత్రి ఉత్సవాల్లో కుంకుమ పూజార్చన



*బోనకల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని బోస్ బొమ్మ సెంటర్‌లో గల రామాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా శుక్రవారం లలితా త్రిపుర సుందరిదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. శుక్రవారం నిర్వహించిన కుంకుమ పూజాలో 21మంది పుణ్యస్త్రీలు పూజలో పాల్గొన్నారు. ప్రతిరోజు రకరకాల పూలతో ప్రత్యేకమైన బతుకమ్మలు చేస్తూ మహిళలు కోలాటం ఆడుతూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.




## ఎంఎల్‌హెచ్‌పీ ఉద్యోగ తాత్కాలిక జాబితా

<u>కొత్తగూడెం, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:</u>
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు 8.9.22న విడుదల చేసిన ఎంఎల్‌హెచ్‌పీ (97) ఉద్యోగాల నియామక ప్రకటన తాత్కాలిక జాబితాను జిల్లావెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు డీఎంహెచ్‌వో ఒక ప్రకటనలో తెలిపారు. 1.10.2022న విడుదల చేయడం జరిగిందని, ఈ ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ అభ్యంతరాలు ఏమైనా ఉంటే 2వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు డీఎంహెచ్‌వో కార్యాలయంలో అభ్యంతరాలు సమర్పించాలని చెప్పారు.

## మైనార్టీ విద్యార్థులకు ఆదాయ పరిమితి పెంపుపట్ల హర్షం

<u>కొత్తగూడెం, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:</u>



రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన మైనార్టీ విద్యార్థులకు వార్షిక ఆదాయ పరిమితి ప్రభుత్వం పెంచడం పట్ల మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా హర్షం వ్యక్తం చేశారు. పోస్ట్ మెట్రిక్ చదువుతున్న గ్రామీణ ప్రాంతాలకు చెందిన మైనార్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలకు ధరఖాస్తు చేసుకోవాలంటే ఇది వరకు రూ.1 లక్షా 50 వేలు ఉండేదని, ఇప్పుడు ఆదాయ పరిమితిని రూ.2 లక్షలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, దీంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నత విద్యలను అభ్యసిస్తున్న మైనార్టీ విద్యార్థులు లబ్దిపొందుతారని పేర్కొన్నారు.

## తెలంగాణలో భవిష్యత్తు బీజేపీదే: రంగాకిరణ్

<u>చుంచుపల్లి, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:</u>



తెలంగాణలో భవిష్యత్తు బీజేపీదేనని బీజేపీ రాష్ట్ర నాయకుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగిన బీజేపీ అదికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. హైదరాబాద్ బోర్డ్స్ క్లబ్‌లో జాతీయ, రాష్ట్ర మీడియా మిత్రులతోజరిగిన చిట్‌చాట్‌లో ఆయన పాల్గొన్నారు. జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. దేశ రాజకీయాలపై అదే విధంగా రాష్ట్రంలో రాష్ట్ర టీఆర్‌ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అధికార ప్రతినిధి సుభాష్, పాపారావు పాల్గొన్నారు.

# నాణ్యత లేకుండా సీసీ రోడ్డు నిర్మాణం



**- రోడ్డుపై కంకర తేలి దర్శనమిస్తున్న వైనం**
**- కాసులకు కక్కుర్తి పడి నాసిరకంగా నిర్మాణం**
**- మామూళ్ల మత్తులో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు**

<u>సుజాతనగర్, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:</u>
కాసులకు కక్కుర్తి పడి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి పట్టుమని మూడు నెలలు కాకుండానే ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లపై కంకరతేలి గుంతలుపడి దర్శనమిస్తున్నాయి. సుజాతనగరన మండలంలోని సుజాతనగర్ మండల కేంద్రం నుంచి నిమ్మలగూడెం, గరీబ్‌పేట రామవరం వరకు పీఎంజీఎస్‌వై యోజన నుంచి రూ.636 లక్షలతో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. మండల కేంద్రంలోని బొడ్రాయి సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం ముందు వరకు, నిర్మాణానికి గుత్తేదారు నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో క్లాసులకు కక్కుర్తి పడి



పంచాయతీరాజ్ ఇంజనీరంగ్ అధికారులు పట్టించుకోకపోవడంతో సీసీ రోడ్డు నిర్మాణం జరిగి మూడు నెలలు పూర్తిగా కాకముందే రోడ్డు అంతా గుంతల మయంగా దర్శనమిస్తుంది. రోడ్డు పోసేటప్పుడు కాంట్రాక్టర్ స్థానికంగా దొరికే ఎదుళ్లవాగు నుంచి నాణ్యతలేని దుబ్బ ఇసుకను తీసుకొచ్చి రోడ్డు నిర్మాణానికి వాడారు. రోడ్డు పోసేటప్పుడు చాలామంది గ్రామ పెద్దలు ఇలాంటి ఇసుక వాడొద్దని తెలిసిన కాంట్రాక్ట ర్ పంచాయతీ రాజ్ అధికారు లకు తెలిసినా అదేమీ పట్టించుకోకుండా తన ఇష్టానుసారంగా రోడ్డు నిర్మించారు. ఇసుక నాణ్యత లేకపోవడంతో సిమెంట్ సరైన పద్దతిలో కలపక పోవడంతో రోడ్డు వేసిన కొద్ది రోజుల్లోనే నాణ్యత లేకు ఒడా దర్శన మిస్తుం దని వాహనదారులు పెదవి విరుస్తున్నారు. రోడ్డు వేసినప్పటి నుంచి వివిధ పార్టీల నాయకులు, ప్రజా



సంఘాల నాయకులు, సోషల్ మీడియా వేదికగా రోడ్డు నాణ్యత లేదని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలిసినా తాము మాత్రం చూసీ చూడనట్లుగా వ్యవహారించడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండల అధికారులు సైతం సీసీ రోడ్డు నాణ్యత లేకుండా నిర్మించడం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోడుడన నిర్మాణానికి సంబంధిత అధికారులకు, నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులకు భారీగా ముడుపులు మట్టజెప్పినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందువల్ల రోడ్డు పనులు నాసిరకంగా నిర్మించారని మండలంలో జోరుగా చర్చ జరుగుతోంది. మండల కేంద్రంలోని ఇలా నాసిరకం పనులు చేస్తుంటే ఎవరు ప్రశ్నించకపోవడంతో మారుమూల గ్రామాల్లోని రోడ్ల పరిస్థితి ఎలా ఉంటుందో ఎంతటి నాణ్యత నిర్మిస్తారు ఇట్లే అర్ధమవుతుంది. ఇప్పటికైనా నాసిరకంగా రోడ్డు నిర్మించిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, ఇకనైనా ప్రభుత్వ నిధులతోనిర్మించే వాటిని పూర్తి నాణ్యతతో చేయించాలని సుజాతనగర్ మండల ప్రజలు పలు పార్టీల నాయకులు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులు, గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## స్పెసల్ ఇన్‌సెంటీవన పొందిన ఉద్యోగులు ప్రభుత్వ ట్యాక్స్ బెనిఫిట్స్ పథకాలలో పెట్టుబడి పెట్టండి

**- జీఎం పర్సనల్ ఆనందరావు**



<u>కొత్తగూడెం, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:</u>
2021-22 సంవత్సరానికి గాను సంస్థ వ్యాప్తంగా ఉద్యోగులకు రూ.368.11 కోట్లు లాభాల్లో 30 శాతం స్పెషల్ బోనస్ వాటా పొందిన ఉద్యోగులకు శనివారం వారి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు జీఎం పర్సనల్ ఏ. ఆనందరావు తెలిపారు. సంస్థ వ్యాప్తంగా అత్యధికంగా లాభాల వాటాను పొందిన ఉద్యోగులైన బండారి శ్రీనివాస్ (రూ.1,61,339.18 - శ్రీరాంపూర్), గుగులోత్ నర్సింహారావు (రూ.1,53,834.06 - మణుగూరు), బానోత్ హాతీరాం (రూ.1,49,094.12 - కొత్తగూడెం), ఆసమ్ శ్రీనివాస్ (రూ.1,49,049.84 - శ్రీరాంపూర్), మేడం తిరుపతి (రూ.1,48,073.26 - శ్రీరాంపూర్), అటికం శ్రీనివాస్ (రూ.1,46,304.04 - శ్రీరాంపూర్), రెడ్డి రాములు (రూ.1,45,343.88 - శ్రీరాంపూర్), కుమ్మరి జెస్సీ రాజ్ ( రూ.1,45,343.88 - మందమర్రి), బాదావత్ రమేష్ (రూ.1,45,246.67 - మందమర్రి), బండి అయిలయ్య (రూ.1,45,183.82 - మందమర్రి)లను జీఎం అభినందించారు. ఏ ప్రభుత్వ రంగ సంస్థలో లేని విధంగా మన సింగరేణిలో లాభాల వాటాను ఉద్యోగులకు తిరిగి పంచే సంప్రదాయం ఉందని, దీనిలో అందరి కృషి వల్లే సంక్షేమ కార్యక్రమాలు చేసుకోగలుగుతున్నామని అన్నారు.

## మతోన్మాద శక్తులకు రాష్ట్రంలో చోటు ఇవ్వకూడదు

**-సిపిఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబీర్ పాషా**

<u>ఆళ్ళపల్లి ప్రభాతవార్త :</u>
ఈనెల 14 నుండి విజయవాడలో జరుగు సిపిఐ జాతీయ మహాసభలను ఉమ్మడి మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబీర్ పాషా పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని భగత్ సింగ్ నగర్‌లో రెండు మండలాల సంయుక్త కౌన్సిల్ సమావేశంల సిపిఐ గుండాల ఆళ్ళపల్లి మండల కార్యదర్శులు గొగ్గెల కృష్ణయ్య, వాగబోయిన రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నిత్యవసర ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తుందని, మోడీ ప్రభుత్వం రాకముందు గ్యాస్ బండ ధర రూ.400 ఉండేదని నేడు రూ.1100 చిల్లర అయిందని, ఇలా ప్రజలు వాడే నిత్యవసర ధరలన్నీ పెంచి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని ఆయన అన్నారు. 8 ఏళ్ళలో ఆతాని ఆదాయం లక్షల కోట్లకు పెరిగి ప్రపంచంలోని రెండో ధనిక వ్యక్తిగా ఎదిగాడని ఇది మోడీ ప్రభుత్వం దయ కాదా అని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో తిరోగమన శక్తులు, మతోన్మాద శక్తులు పెరగడానికి కేసీఆర్ ఏ కారణమని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ లేకుండా అంతా తామే ఉండాలని, ఒంటెద్దు పోకడలతో రాష్ట్రంలో మతోన్మాద శక్తులు పెరిగాయి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, దళిత బందులో రాజకీయం లేకుండా నిరుపేద దళితులను ఎంపిక చేయాలి అని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శిగా రెండోసారి ఎన్నిక రావడం పట్ల ఎస్‌కే.షాబీర్ పాషాను ఉమ్మడి మండల కార్యకర్తలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు, ఆళ్ళపల్లి సర్పంచ్ మెస్సు కోటేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శులు నరెడ్ల రాంబాబు, వజ్జ పగడయ్య, మండల కౌన్సిల్ మెంబర్స్ పరమ ఇమ్మానియేల్, మలిపెద్ది లాజర్, మెస్సు శ్రీనివాస్, గుంతోజు శివ, కందిమల్ల సతీష్, సూర్యనారాయణ, ముత్తయ్య, కాంతారావు, సమ్మయ్య, మల్లేష్, రమేష్, రేసు సురేందర్, మాణిక్యమ్మ, తాటి ఎల్లయ్య, తాటి నాగేశ్వరరావు, గడ్డం శ్రీను, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షాహిన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి మండలోజు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# విశ్వాస్ ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స





<u>చుంచుపల్లి, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:</u>
మండలంలోని విద్యానగర్ పంచాయతీలో ఉన్న విశ్వాస్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలో డాక్టర్ విజయ్‌కుమార్ జనరల్ సర్జన్, డాక్టర్ శ్రీధర్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరోలాజిస్ట్, డాక్టర్ సీతారాం అనస్తీషియాలు కలిసి అరుదైన శస్త్రచికిత్స చేశారు. పేషెంట్ నాగమణి దీర్ఘకాలిక క్రోమా గ్రంథి వ్యాధితో బాధపడుతూ కడుపులోనొప్పి రావడంతో వైద్యులు శస్త్ర చికిత్స చేశారు. చికిత్స చేసి రాళ్లు తీసిన అనంతరం ఆమెను డిశ్చార్జ్ చేసి పంపించారు.

# సెప్టెంబర్‌లో 97 శాతం బొగ్గు ఉత్పత్తి

## - ఏరియా జీఎం జక్కం రమేష్




*కొత్తగూడెం, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:* సింగరేణి కొత్తగూడెం ఏరియా 2022-23 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ నెల ఏరియాకు నిర్దేశించిన 8.34 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 8.11 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 97 శాతం ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జీఎం జక్కం రమేష్ తెలిపారు. ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 59.48 లక్షల టన్నులకు గాను 53.86 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 91 శాతం ఉత్పత్తి సాధించామని చెప్పారు. రోడ్డు, రైలు మార్గం ద్వారా సెప్టెంబర్ నెల 9.25 లక్షల టన్నులు, ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 57.64 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్‌వోటు రమేష్, ఏరియా ఇంజనీర్ రఘురామిరెడ్డి, ఏజీఎం సివిల్ సూర్యఏనారాయణ, డీజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, యోహాను, ఆర్‌సీహెచ్‌పీ డీజీఎం వెంకటేశ్వర్లు, డీజీఎం రాజశేఖర్, ఏజెంట్ రవీందర్, పాలడుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

*జూలూరుపాడు, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:*



దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపాల్లో అమ్మవారి ప్రతిమలను ప్రతిష్టింపజేసి గత ఐదు రోజులుగా రోజుకొక అలంకారంతో అమ్మవారిని అలంకరింపజేసి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఐదవ రోజు శుక్రవారం అమ్మవారికి ముత్తైదువులు సామూహిక కుంకుమ పూజలను వైభవంగా చేశారు. వెంగన్నపాలెం టీచర్స్ కాలనీ, పాపకొల్లు, సూపారం, అనంతరం, కాకర్ల గ్రామాల్లో వేద పండితుల మంత్రోచ్ఛరణాల నడుమ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల వారోత్సవాలు

*కొత్తగూడెం, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:*




జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా వాక్‌దాన్‌ను తెలంగాణ సీనియర్స్ సిటిజన్స్ అసోసియేషన్ భవన్ నుంచి పోస్టాఫీస్ సెంటర్ వరకు 150 మందితోర్యాలీ చేసి తల్లిదండ్రుల, వయోవృద్ధుల పోషన సంరక్షణపై ప్లకార్డులు, స్లోగన్స్‌తో అవగాహన కార్యక్రమం చేశారు. జిల్లా సంక్షేమాధికారిణి వరలక్ష్మి, సీడీపీవో స్వర్ణలత లెనీనా, తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.నాగేశ్వరరావు, జనరల్ సెక్రటరీ సురేష్, కేశవరావు, శివరామకృష్ణ, సభ్యులు, ఎఫ్‌ఆర్‌వో నరేష్, వరప్రసాద్, అంగన్‌వాడీ టీచర్లు, సఖిసిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:* మున్సిపాలిటీ పరిధిలోని న్యూ గొల్లగూడెం 16వ వార్డులో కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వయోవృద్ధులందరికీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఎవరైనా పిల్లలు తమ తల్లిదండ్రులను సరిగా చూడకపోయినా తల్లిదండ్రులను కొట్టడం, తిట్టడం, లాంటివి చేస్తే వెంటనే హెల్ప్‌లైన్ నంబర్ 14567కు ఫోన్ చేస్తే వచ్చి తమ పిల్లలకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని, ఎవరైనా పిల్లలు లేనివారు ఉన్న వారిని వృద్ధాశ్రమంలో చేర్పించి వారి బాగోగులు చూసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్‌లు శ్రీదేవి, శివకుమార్, ఆయాలు, వయోవృద్ధులు పాల్గొన్నారు.



# గర్భిణీలు అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోండి

*పాల్వంచ, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:*



గర్భిణీలు అంగన్‌వాడీలు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పాల్వంచ పట్టణ పరిధిలోని రాహుల్‌గాంధీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఐసీడీఎస్ సీడీపీవో కనకదుర్గ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక సీమంతాలు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోషకాహారం, పాలు, కోడిడుగునఉల, ఆకుకూరలతో కూడిన ఆహారం తీసుకోవాలని, అప్పుడే ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంతపురి రాజుగౌడ్, తహసీల్దార్ రంగాప్రసాద్, డాక్టర్ రాజశేఖర్, ఎస్సై నరేష్, రూరల్ ఎస్సై శ్రీనివాస్, కందుకూరి రాము, వసంతరాణి, వెంకటరమణ, అనసూయ, రత్నకుమారి, అనురాధ, గర్భిణీలు పాల్గొన్నారు.

# ఐక్యమత్యంగా బతుకమ్మ

## దసరా ఉత్సవాలు జరుపుకోవాలి

*కొత్తగూడెం మున్సిపాలిటీ, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:*



బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాలను కులమతాలకు అతీతంగా కలిసికట్టుగా జరుపుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డు దుర్జన్‌బస్తీలో బీఎస్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మంటపాన్ని ఆయన సందర్శించి పూజలు చేశారు. ఉద్యోగ వ్యాపారులు, ఇతర పనుల్లో నిత్యం బిజీగా ఉండే వారి మధ్య సంబంధాలు మెరుగుపర్చేందుకు పండుగలు, ఉత్సవాలు దోహదపడతాయని అన్నారు. నిత్యం యాత్రిక జీవనం గడుపుతూ మానవ సంబంధాలకు దూరమవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పున్నంసింగ్, అనీల్, రాజన్న, కమల్, పూర్ణ, నరేష్, గోవింద్‌సింగ్, సికిందర్సింగ్, పద్మ, బంతికోర్, ఉషారాణి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# భట్టు బంజారా ఆదికవి చాంద్‌భట్

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:* భట్టుబంజారా ఆదికవి శ్రీచాంద్‌భట్ 873వ జయంతిని భట్టు బంజారా చైతన్య వేదిక తెలంగాణ రాష్ట్ర అద్యక్షుడు రోత్వన్ బలరాం భట్టు అన్నారు. ఢిల్లీ అగ్రరాజ్యం, ఆ రాజ్యానికి పృద్వీరాజ్ చౌహాన్‌రాజు.. ఆ రాజు ఆస్థానంలో చాంద్‌భట్ ఆస్తానకవిగా ఉన్నారని, అతనరు అన్ని విద్యల్లో ఆరితేరిన కవి అని అన్నారు. రాజుకు ముఖ్య సలహదారుడుగా పనిచేశారన్నారు. ఈ కారనఓయక్రమంలో డాంగి జంకీలాల్, డాంగి శంకర్, రవి, దేదావత్ వీరరన్న, నాగేశ్వరరావు, రాతిలాల్, రాందాస్, బన్సీలాల్, దేదావత్ రాములు, డాంగి అశోక్, రామా, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# నేడు ప్రకాశం స్టేడియంలో బతుకమ్మ సంబురాలు

*కొత్తగూడెం, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:*



సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సింగరేణి కుటుంబాల సమాఖ్యతతో శనివారం సాయంత్రం 5 గంటలకు కొత్తగూడెం ప్రకాశంస్టేడియంలో సింగరేణి బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జీఎం పర్సనల్ కే.బసవయ్య తెలిపారు. సింగరేణి సంస్థ అంగరంగ వైభవంగా నిర్వహించతలపెట్టిన ఈ బతుకమ్మ సంబురాలకు సింగరేణి కార్మిక కుటుంబాలే కాకుండా కొత్తగూడెం పట్టనంలోని ప్రతీ ఒక్కరికీ ఆహ్వానం పలుకుతుందని తెలిపారు. ఈ బతుకమ్మ వేడుకల్లో పాల్గొనే మహిళలకు 1,2,3, కన్సోలేషన్ బహుమతులు ఉంటాయని చెప్పారు. పట్టణ, పరిసర ప్రాంత మహిళలుఈ సింగరేణి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పోషణమాసంలోభాగంగా గర్భిణీలకు సీమంతాలు



*సుజాతనగర్, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:* పోషణమాసంలో భాగంగా సర్వారం పంచాయతీ కార్యాలయంలో సింగభూపాలెం సెక్టార్‌లో పోషణ మాసం ముగింపు వేడుకలు సర్పంచ్ శారదా అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. జిల్లా శిశు సంక్షేమాధికారి వరలక్ష్మి పాల్గొని గర్భిణీలకు సీమంతాలు చేశారు. చిన్నారులు, గర్భిణీలకు బాలింతలు ఆరోగ్యంగా ఉండాలంటే శారీరకంగా, మానసికంగా మంచి ఆహార నియమాలను పాటిస్తూ పోషక ఆహార వంటలను భుజించాలని అన్నారు. గర్భిణీలు రక్తహీనత లోపం ఉన్న వారు పాలు, గుడ్లు, పళ్లు చిరుధాన్యాలు ఆకుకూరలు, పోషకాలు కలిగిన పదార్థాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, కార్యదర్శి రోహిణి, అంగన్‌వాడీ టీచర్లు నాగమణి, నర్సమ్మ, బుల్లి, సునీత, శశికళ, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దాలి

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 30 – ప్రభాతవార్త:** ఎన్నోతరాల విద్యార్థులు చదువుకుంటారని, సొంతిల్లు నిర్మాణంలో ఏ విధంగా శ్రద్ద తీసుకుంటామో అదే తరహా పర్యవేక్షణ చేస్తూ మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మన ఊరు – మనబడి, దళితబంధు కార్యక్రమాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో మొదటి విడత 368 పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పనకు ఎంపిక చేయడం జరిగిందని, 30 లక్షల లోపు మరమ్మతులు చేపట్టేందుకు 324 పాఠశాలలను, 30 లక్షలు పైబడి మరమ్మతులు అవసరం ఉన్నందున 44 పాఠశాలలో 14 పాఠశాలల్లో పనులు ప్రారంభమయ్యాయని, మిగిలిన 30 పాటశాలల్లో పనులు గ్రౌండింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. 324 పాఠశాలల్లో 321 పాఠశాలల్లో పనులు జరుగుతూన్నయని, పనులను నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. 36 పాఠశాలలు రంగులు వేయడానికి సిద్దంగా ఉన్నాయని, వారం రోజుల్లో మరో 50 పాఠశాలలు సిద్దం చేస్తామని అన్నారు. పాఠశాలల్లో చేపట్టనున్న కిచెన్‌షెడ్లు, మరుగుదొడ్లు, డైనింగ్ హాల్ నిర్మాణ పనులను ఉపాధిహామీ పథకం పనుల్లో చేపట్టాల్సిన పనులను ఆన్‌లైన్ చేయాల్సి ఉందని అన్నారు. పూర్తి చేసిన పనులకు యంబీలు రికార్డు చేయాలని, ఎంబీలు రికార్డు చేయడంలో జాప్యం వల్ల నిధులు చెల్లింపునకు జాప్యం జరుగుతుందని అన్నారు. దళితబంధు కింద ఇల్లెందులో ఒకటి, భద్రాచలంలో 9 యూనిట్లు గ్రౌండింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. లబ్దిదారుని బ్యాంకు ఖాతాకు జమ చేసిన నిధులు తిరిగి తీసుకుంటారని చాలా మందికి అపోహ ఉందని, యూనిట్ ఏర్పాటును బట్టి విడతలుగా నిధులు మంజూరు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో డీఈవో సోమశేఖరశర్మ, దళితబంధు నియోజకవర్గ ప్రత్యేక అ ధికారులు వెంకటేశ్వర్లు, మరియన్న, భీమ్లా, రాంప్రసాద్, పీఆర్, వ్యవసాయ, ఐటీడీఏ, రోడ్లు భవనాలు, ఐడీసీ, పర్యవేక్షక ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి 120శాతం నమోదు

**- సమిష్టికృషితోనే అగ్రభాగాన మణుగూరు ఏరియా**

**- ఈ నెల 3న సద్దుల బతుకమ్మ, 5న దసరా ఉత్సవం**

**- మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి**



**మణుగూరు,ప్రభాతవార్త, సెప్టెంబర్30 ః** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గడిచిన మాసంలో 120శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాలు నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మణుగూరు ఏరియా లో సెప్టెంబర్ మాసానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 8,77,000ల టన్నులు కాగా 10,56,117టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించి 120శాతం ఉత్పత్తి నమోదైందన్నారు. సమిష్టి కృషితో మణుగూరు ఏరియాను అగ్రభాగాన నిలిపిన ఏరియా అధికారులకు, సూపర్వైజర్లకు, ఉద్యోగులకు, కార్మికవర్గానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఏరియాలో ఓబీ వెలికితీత లక్ష్యం 14లక్షల క్యూబిక్‌మీటర్లు కాగా 10.49 లక్షల క్యూబిక్‌మీటర్లు తీయడం జరిగిందని 75శాతం నమోదైందన్నారు. ఏరియా నుంచి 10,51,737 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద రూ.1.50కోట్ల వ్యయంతో మణుగూరు ఏరియాలో మూడు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ నెల చివరివారంలో కొండాపురం భూగర్భగనిలో బొగ్గు ఉత్పత్తి పనులను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 3వ తేదీన మణుగూరు ఏరియాలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించనున్నట్లు అదేవిధంగా 5వ తేదీన దసరా ఉత్సవంలో భాగంగా రామ్‌లీలా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మణుగూరు ఏరియా పరిసరగ్రామాల ప్రజలతో పాటు, సింగరేణీయులు, వారి కుటంబసభ్యులు పెద్ద ఎత్తున హాజరై దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏరియా ఇంజినీర్ ఫిజిరాల్డ్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, డీజీఎంలు సలగల రమేష్, కె.వెంకట్రావు, ఎం.నర్సిరెడ్డి, ఫైనాన్స్ మేనేజర్ అనురాధ, డీవైసీఎంవో డాక్టర్ మేరీకుమారి, పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, ఎస్టేట్ ఆఫీసర్ ఉషశ్రీ, వెల్ఫేర్ ఆఫీసర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా ఊసే లేదు !

**దసరా సమీపిస్తున్నా పంపిణీ కాని పింఛన్లు**

**మండలంలో 1,539 మంది అబ్దిదారులు**

**561 మంది కొత్తవారికి ప్రొసీడింగ్‌లతోనే సరి**

**కరకగూడెం,ప్రభాతవార్తః** అసరా పథకం కింద పింఛన్ డబ్బులను అక్టోబర్ ప్రారంభం అయినప్పటికి పంపిణీ చేయకపోవడంతో లబ్దిదారులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.గత కొన్ని నెలలుగా అసరా పింఛన్‌ల పంపిణీలో తీవ్ర జాప్యం నెలకొంటోంది.దసరా పండుగా మరో 5 రోజులు ఉండగా పింఛన్‌ల ఊసే లేక పోవడంతో లబ్దిదారలు ఎదురు చూస్తున్నారు. కరకగూడెం మండలంలో అన్ని రకాల పింఛన్ల లబ్దిదారులు 1,539 మంది ఉన్నారు.వీరికి పింఛన్‌లను పంపిణీ చేయడానికి రూ.6,42, 498 లక్షల నిధులను విడుదల చేయాలి,కొత్తగా 561 మందికి పింఛన్‌లను ప్రభుత్వం మంజూ రు చేసింది.వీరికి ఇప్పటికే ప్రొసీడింగ్‌లను ఇచ్చారు.కాగా కొత్త వారికి సొమ్మును ఇంకా పంపణీ ప్రారంభం చేయలేదు.

ప్రతి నెలా 20 తేదీ తరువాతనే పింఛన్‌లను పంపిణీ చేస్తున్నారు.ఈ సారి సెప్టెంబరు నెల పూర్తయినా ఇంకా పింఛన్‌లకు నిధులు విడుదల కాకపోవడంతో అసరా లబ్దిదారులు బ్యాంకులు,తపాలశాఖ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.ప్రభుత్వం నుంచి పింఛన్ల సొమ్ము తమకు జమ కాలేదని ఎప్పుడు జమ చేస్తారో తెలియడం లేదని సంబందిత సిబ్బంది సమాదానం ఇస్తున్నారు.ప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థకు నిధులు విడుదల చేస్తే వారు బ్యాంకులకు సొమ్మ జమ చేస్తారు.గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థకే నిధులు చేరక పోవడంతో పింఛన్‌ల పంపిణీకి ఇంకా ఎంత సమయ పడుతుందో అని అధికార వర్గాలు చెబుతున్నాయి.

**కొత్తవారికి అస్పష్టత..**

స్వాతంత్ర్య దినోత్సవం రోజున కొత్త పించన్‌ల లబ్దిదారులకు ప్రొసీడింగ్‌లను అధికారులు అందజేశారు.వీరికి తపాల శాఖ ద్వారా,లేక నేరుగా బ్యాంకు ఖాతాకు సొమ్మును జమ చేస్తారా అనే విషయంలో ప్రభుత్వం నుంచి స్పష్టత లేదు.కొత్త లబ్దిదారులకు సెప్టంబరులోనే పింఛన్ల పంపిణీ చేస్తామని ప్రభుత్వం గతంలోనే ప్రకటించింది. అయినప్పటికి కొత్తవారికి ప్రొసీడింగ్‌లను మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. పించన్ల సొమ్ము తపాల శాఖకు బదిలీ చేస్తేనే కొత్తవారికి ఎలా పింఛన్లను పంపిణీ చేయనున్నారో అనే విషయంలో స్పష్టత లభించే అవకాశం ఉంది.



# రైతు పక్షపాతి తెలంగాణ ప్రభుత్వం

**- విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం**

**- ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు**

**- విద్యతోనే అభివృద్ధి సాధ్యం :: జట్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్**

**- అందరి సహకారంతో మంచి పాఠశాల భవనం నిర్మించుకున్నాం :: ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య**

**- విద్యార్థులు మంచిగా చదువుకొని, ఉన్నత స్థాయికి చేరాలి :: జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

**కల్లూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఎంపీ కల్లూరు మండలం పోచారం గ్రామంలో నిర్మించిన నూతన పాఠశాల భవనాన్ని జట్పీ చైర్మన్, ఎమ్మెల్సి, ఎమ్మెల్యే, కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ ఏర్పాటుతో అభివృద్ధి సాధ్యమైందన్నారు. త్రాగు, సాగునీటిపై ప్రత్యేక దృష్టిపెట్టి ఇబ్బంది లేకుండా అందిస్తున్నామన్నారు. చదువు బాగుంటే, చదివిన పిల్లలు ఉన్నత స్థితిలో ఉంటే అట్టి గ్రామాలు బాగుంటాయన్నారు. విద్యారంగానికి తెలంగాణ ప్రభుత్వం రూ. 18,600 కోట్లు కేటాయించి, పెద్ద ఎత్తున విద్యపై ఖర్చు పెడుతుందన్నారు. ప్రభుత్వం ప్రతి జిల్లాలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేసిందని, మన రాష్ట్రం నుండే ఎక్కువ మంది డాక్టర్లు వస్తారని ఆయన తెలిపారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలలు అన్ని విధాలుగా బాగుచేసుకుంటున్నామన్నారు. రైతు పక్షపాతి తెలంగాణ ప్రభుత్వం అని, రైతుబంధు పెట్టి, ఇప్పటికే రూ. 60 వేల కోట్లు పంట పెట్టుబడి క్రింద రైతుల ఖాతాల్లో జమచేసిందన్నారు. 24 గంటలు ఉచిత కరెంట్ ఇచ్చేది భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం ఒక్కటేనని అన్నారు. అన్ని రంగాలు, అన్ని వర్గాల అభివృద్ధి ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి, అమలుచేస్తుందన్నారు. జట్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి అని విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం చేపట్టి పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి పరుస్తున్నామన్నారు. పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిచేయాలని అన్నారు. జిల్లా పరిషత్ నుండి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ తాతా మధుసూధన్ మాట్లాడుతూ మనిషి, సమాజ మార్పు చదువుతోనే అని, చదువే అన్నింటికి పరిష్కారం అన్నారు. తల్లిదండ్రులు పిల్లల చదువుపై దృష్టిపెట్టి, మంచి విద్యాబుద్దులు అందించే విధంగా కృషిచేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టిలు చదువుకునే పిల్లలల స్కూళ్ళను అప్‌గ్రేడ్ చేసి, రెసిడెన్షియల్ స్కూళ్ళుగాచేసుకున్నామన్నరు. తెలంగాణ రాష్ట్రం అన్ని విషయాల్లో రోల్ మోడల్‌గా ఉందని, విద్య విషయంలో కూడా రోల్ మోడల్‌గా అవ్వాలని, ఇందుకు అందరూ కృషిచేయాలని అన్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ అందరి సహకారంతో మంచి పాఠశాల భవనం నిర్మించుకున్నామన్నారు. సమాజంలో అన్నీ ఉన్నా విద్య లేకపోతే వెనుకబడిపోతామని, విద్యతోనే దేనినైనా జయించవచ్చని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. చెన్నూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్న రూ. 10.50 కోట్లతో కల్లూరులో 50 పడకల ఆసుపత్రి మంజూరు అయిందని అన్నారు. ఇకపై మెరుగైన వైద్యానికి ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రులకు పోవాల్సిన అవసరం లేదన్నారు. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ పాఠశాల గ్రామంలో ఉండగా, పిల్లలు ఎస్సీ కాలనీ నుండి వస్తున్నట్లు, ఎంతో ఇబ్బందిగా ఉందని దృష్టికి తేడా డిమాండ్ ఉన్న చోటుకు తరలింపుకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. అతి తక్కువ సమయంలోనే మంచి స్కూల్ భవనం కట్టుకుని ప్రారంభం చేసుకుంటున్నామన్నారు. పిల్లలు మంచిగా చదువుకొని, ఉన్నత స్థాయికి చేరాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, రైతుబంధు జిల్లా కన్వీనర్ ఎన్. వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, ఇఇ. నాగశేషు, ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, గ్రామ సర్పంచ్ ఎన్. అన్నపూర్ణ, సొసైటి చైర్మన్ నర్వనేని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ

ప్రభాతవార్త ఖమ్మం, సెప్టెంబర్ 30:
ఖమ్మం నగరంలో పలు డివిజన్‌లలో రూ. 90 లక్షలతో నిర్మించనున్న సిసి సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఖమ్మం నగరంలోని 28వ డివిజన్ శ్రీనివాసనగర్‌లో రూ 45 లక్షలు, 32వ డివిజన్ గ్రైయిన్ మార్కెట్ రోడ్‌లో రూ. 45 లక్షలు మొత్తం రూ. 90 లక్షలతో నిర్మించనున్న సిసి సైడ్ డ్రైయిన్స్ నిర్మాణ పనులకు రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు గజ్జెల లక్ష్మి, దోన్‌వాన్ సరస్వతి, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సిబ్బంది పాల్గొన్నారు.






## శ్రీవారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర దంపతులు

ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం:



తెలంగాణ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, సతీమణి విజయలక్ష్మిలతో కలిసి శుక్రవారం తిరుమల తిరుపతి శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా కుటుంబ సమేతంగా దర్శించుకోని అనంతరం స్వామి వారి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ.. తెలంగాణ సాధనకై తన నిరంతర పోరాటం సాగించి సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి సంక్షేమం దిశగా పరిపాలన కొనసాగించుకుంటూ అద్భుతమైన ఫలితాలు సాధించిన ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో విజయడంగా మోగించి దేశాన్నంతా ఒక్క తాటి మీదకు తెచ్చేందుకు చేసే ప్రయత్నం ఫలించాలన్నారు. తెలంగాణ ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్థిల్లాలని స్వామి వారిని ప్రార్థించినట్లు వారు తెలిపారు.

## మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలి

ప్రభాతవార్త, ఖమ్మం సెప్టెంబర్ 30:



గ్రామ పంచాయతీ కార్మికుల పైన సర్పంచ్‌లు, కార్యదర్శుల వేదింపులు తగ్గించాలని మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పనిభారం తగ్గించాలని తదితర డిమాండ్లతో శుక్రవారం ఖమ్మం డిపిఓ కార్యాలయం ముందు ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిపిఓకి అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జి. రామయ్య, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు పగిడికత్తుల రామదాసులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్నటువంటి కార్మికులకు పల్లె వనాలు, డంపింగ్ యార్డులు, శ్మశాన వాటికల పేరుతో పనిభారం మోపి పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలకు అనుకూలంగా కనీస వేతనాలు ఇవ్వకుండా బానిసలుగా మారుస్తున్నా రన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మీగడ సైదులు, భిక్షం, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఆవుల అశోక్, డి. శ్రీను, కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# కేసీఆర్ దిష్టిబొమ్మ తగలబెట్టాలి

**-బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొల్లి మాధవి**



ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం:
రాష్ట్రంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దిష్టిబొమ్మలు తగలబెట్టడం కాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్‌ల దిష్టిబొమ్మలను తగులబెట్టాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లు మాధవి అన్నారు. ప్రజాగోష బీజేపీ భరోసా పేరుతో జరుగుతున్న కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆమె ఖమ్మం జిల్లాకు వచ్చారు. శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..బయ్యారం ఉక్కు కర్మాగారం నిర్మాణంపై కేంద్ర సహాయ మంత్రి కిషన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీఆర్‌ఎస్ మంత్రులు, ప్రజాప్రతినిధులు నిరసనలు వ్యక్తం చేస్తూ ఆయన దిష్టిబొమ్మలు తగులబెడుతున్నారని చెప్పారు. నిజానికి కిషన్‌రెడ్డి దిష్టి బొమ్మలు తగలబెట్టడం కాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మలను తగలబెట్టాలని ఆమె పేర్కొన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన స్టీల్ ఇండియా చేసిన సర్వేల నివేదికలు రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్నాయని, వాటిని బయట పెట్టాలని ఆమె డిమాండ్ చేశారు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీని కేంద్రంతో పనిలేకుండా తానే ఏర్పాటు చేస్తానని కేసీఆర్ గతంలో పలు బహిరంగ సభల్లో ప్రకటించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. అలా ప్రకటించిన ముఖ్యమంత్రి ఫ్యాక్టరీని నిర్మించకుండా కేంద్రాన్ని నిందించడం దేనికని ఆమె ప్రశ్నించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ సూచన మేరకు ప్రజాగోష బీజేపీ భరోసా అనే కార్యక్రమం ద్వాఆరా ప్రతి గ్రామంలో 100 మోటార్ సైకిళ్లతో పర్యటన చేసి ప్రజల బాధలు తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి భరోసా కలిపస్తున్నామన్నారు. తెలంగాణలో కూడా బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఏడవ డివిజన్ కార్పొరేటర్ దొంగ సత్యనారాయణ, బీజేపీ రాష్ట్ర నాయకులు గెంటెల విద్యాసాగర్, సీనియర్ నాయకులు రామారావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి విజయరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వెంకటనారాయణ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అనిత తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల పెండింగ్ ఏరియర్స్ జీతాలు చెల్లించండి




కార్పొరేషన్ సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :
మున్సిపల్ కార్మికులకు పెండింగ్ జీతాలు ఏరియర్స్ చెల్లించటంలో ఖమ్మం నగర పాలక సంస్థ జాప్యంచేయకుండా కార్మికులకు చెల్లించాలని ఐఎఫ్‌టియు, సిఐటియు, ఎఐటియుసి, టీఆర్‌ఎస్‌కెవి, ఐఎన్‌టియుసి మున్సిపల్ కార్మిక సంఘాల జెఏసి డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా శుక్రవరాం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో మున్సిపల్ కార్మిక సంఘాల జెఏసి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లాఅధ్యక్షులు తుమ్మా విష్ణు వర్ధన్, ఏఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి మందా వెంకటేశ్వర్లు, టీఆర్‌ఎస్‌కెవి కార్మిక సంఘం ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి బుర్రి వినయ్‌లు మాట్లాడూ.. దసరా పండుగకు మున్సిపల్ కార్మిక కుటుంబాలు పస్తులు ఉండకుండా పండుగ లోపే జీతాలు చెల్లించి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు కార్మిక సంఘం జిల్లా నాయకులు పి. రాందాసు, సిఐటియు మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జినక శ్రీను, నాయకులు దొడ్డా నర్సింహరావు, ఏఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు షేక్ హుస్సేన్, కె. మహేష్, టీఆర్‌ఎస్‌కెవి ఖమ్మం మున్సిపల్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి గణేష్, జ్యోతి, ఉపాధ్యక్షులు దాసరి లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

ఖమ్మం ప్రభాతవార్త సెప్టెంబర్ 30:



నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు, గుత్తేదారులను కలెక్టర్ ఆదేశించారు. పనుల్లో జాప్యం లేకుండా నిరంతరాయంగా కొనసాగించాలని, పూర్తి నాణ్యతా ప్రమాణాలతో కూడిన పనులు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట ఆర్‌అండ్‌బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యాంప్రసాద్, గుత్తేదారులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న మేయర్

కార్పొరేషన్ ఖమ్మం, సెప్టెంబర్ 30:



దేవీ నవరాత్రుల రెండవ వార్షికోత్సవం ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనం ఇస్తూ భక్తులకు ఆశీస్సులు అందిస్తున్నారు. ఖమ్మం నగరంలో 26వ డివిజన్ సుగ్గుల వారి తోట దేవీ నవరాత్రుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొలువుదీరిన అమ్మవారిని ఖమ్మ మేయర్ పునుకొల్లు నీరజ రాంబ్రహ్మం దర్శించుకున్నారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మేయర్ ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రియదర్శినిలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 30 :



ప్రియదర్శిని మహిళల కళాశాలలో విద్యార్థునులు బతుక్మమ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. వివిధ అలంకరాలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. మొదటిగా ఈ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్‌బాబు బతుకమ్మలకు పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బతుకమ్మ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ఆట, పాటలతో కళాశాల ప్రాంగణం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కాటేపల్లి అప్పారావు, ప్రిన్సిపాల్ బి. గోపాల్, వివిధ విభాగాల అధిపతులు నరసింహారావు, రమేష్, కుమారస్వామి, సతీష్, డాక్టర్ విజయలక్ష్మి, ఇంచార్జ్ ప్రసాద్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ, పెయింటింగ్ పోటీల ఎంట్రీ గడువు 3 వరకు పొడగింపు

మ్మం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:
బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని చేపడుతున్న ఫోటోగ్రఫీ, పెయింటింగ్ పోటీల ఎంట్రీ గడువు అక్టోబర్ 3వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫోటోలు, పెయింటింగ్‌లు బతుకమ్మకు సంబంధించి, బతుకమ్మ విశిష్టతను తెలిపేలా ఉండాలని ఆయన అన్నారు. ఎంట్రీలు అక్టోబర్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల లోప అందేజేయాలాన్నారు. ఉత్తమ ఫోటో, పెయింటింగ్‌లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు రూ. 25 వేల వరకు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. పాల్గొనాలని ఆసక్తి కలవారు తమ ఫోటోలను డివిఆర్‌ఓకెఎంఎం 123 మెయిల్‌కు, పెయింటింగ్‌లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం ఖమ్మంలో ఇవ్వవలసిందిగా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## దళితబంధు యూనిట్లను ప్రారంభించిన ప్రభుత్వవిప్

అశ్వాపురం,సెప్టెంబర్30,(ప్రభాతవార్త).



మండలంలో దళితబంధు పథకం ద్వారా మంజూరైన యూనిట్లను శుక్రవారం ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు ప్రారంభించారు. చింతిర్యాలకాలనీకి చెందిన తైదల శివరాములుకు మంజూరైన ఆటోమొబైల్ షాపును, కళ్యాణపురం గ్రామానికిచెందిన వెన్న సంగీతరావుకు మంజూరైన సెంట్రింగ్ వర్క్ మెటీరియల్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా కేసీఆర్ దళితబంధును ప్రవేశపెట్టి దళితులు ఆర్థికంగా పురోగతి సాధించేందుకు ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. పథకం ద్వారా వచ్చే ఏడేళ్లలో 70వేల కోట్ల రూపాయలతో 18లక్షల దళిత కుటుంబాలు లబ్ది పొందుతాయన్నారు. పినపాక నియోజకవర్గంలో ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు పథకం వర్తింపజేయడానికి కృషి చేస్తానన్నారు. జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, ఎంపీటీసీలు తాటి పూజిత, కందుల దుర్గాభవాని, సర్పంచులు సున్నం రాంబాబు, కాకా అశోక్, గొర్రెముచ్చు వెంకటరమణ, పాయం భద్రయ్య, మడకం సాధు, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, నాయకులు కొల్లు మల్లారెడ్డి, కందుల కృష్ణార్జునరావు, ఈదర సత్యనారాయణ, గజ్జెల లక్ష్మారెడ్డి, ఊసా అనిల్, వెన్నా అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

## బీజీ కొత్తూరులో బతుకమ్మచీరెలు పంపిణీ

అశ్వాపురం,సెప్టెంబర్30,(ప్రభాతవార్త).



మొండికుంట గ్రామపంచాయితీలోని భీమునిగుండం కొత్తూరు గ్రామంలో సర్పంచ్ మర్రి మల్లారెడ్డి చేతులమీదుగా బతుకమ్మ చీరెలు, ఆసరా ఫింఛన్‌కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమపథకాలు దేశానికే ఆదర్శమన్నారు. వార్డుసభ్యులు కొల్లు ఉప్పలరెడ్డి పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా వుండాలి

అశ్వాపురం,సెప్టెంబర్30,(ప్రభాతవార్త).



సైబర్ నేరాలపట్ల యువత అప్రమత్తంగా వుండాలని ఎస్సై జితేందర్ అన్నారు. శుక్రవారం ఆయన మొండికుంటలో యువకులకు సైబర్ నేరాలపట్ల, ఆన్‌లైన్‌లో జరిగే మోసాలపట్ల అవగాహన కల్పించారు. పండుగ సీజన్‌లో మొబైల్స్‌లో వచ్చే లింక్‌లకు స్పందించవద్దని, లాటరీలు తగిలాయంటూ వచ్చే మెసేజ్‌లకు సమాధానం ఇవ్వకూడదని, ఓటీపీలను షేర్ చేయకూడదని తెలిపారు. ఎమర్జెన్సీలో 100కు కాల్‌చేసి పోలీసుల సహాయం పొందవచ్చన్నారు.

## జీవితభీమా ఏజెంట్ల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా

**- ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

మణుగూరు,(ప్రభాతవార్త), సెప్టెంబర్30 :



భారతీయ జీవితభీమా ఏజెంట్ల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని, అసెంబ్లీలో కూడా న్యాయమైన డిమాండ్లపై మాట్లాడతానని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరులో భారతీయ జీవిత భీమా కార్యాలయం నందు ఎల్ఐసీ ఏజెంట్లు నిర్వహిస్తున్న ధర్నాకు సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాలసీదారులకు బోనస్ పెంచేవిధంగా, జీఎస్టీ రద్దు చేసే విధంగా ఏజెంట్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మండల, పట్టణ టీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, యాదగిరిగౌడ్, వీరభద్రం, భాగం రమేష్, మేకపోతుల నర్సింహారావు, కామగాని సత్యనారాయణ, ఖుర్షిద్‌మియా, రవి, శంకరయ్య, రమేష్, ఖలీల్, మోహన్‌రావు, శ్రీను పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు పంపిణీ

మణుగూరు,(ప్రభాతవార్త), సెప్టెంబర్30:



మణుగూరు మండలం పగిడేరు గ్రామానికి చెందిన టీఆర్ఎస్‌పార్టీ క్రియాశీలక సభ్యత్వం పొందిన రాసమల్ల దేవేందర్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో రూ. 2లక్షల టీఆర్ఎస్‌పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును శుక్రవారం ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మృతుని కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మండల అధ్యక్షులు ముత్యం బాబు, ప్రభుదాస్, మేకల రవి, పప్పుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## షాదిఖానా నిధుల మంజూరు పట్ల ముస్లిం ప్రజల హర్షం

మణుగూరు రూరల్,సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ముస్లిం మైనార్టీ అభివృద్ధికి షాదీముబారక్, షాదిఖానాకు కోటి రూపాయల నిధులు మంజూరు చేయడం పట్ల ముస్లిం మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎక్స్‌లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ యూసఫ్ షరీఫ్, ఇస్మాయిల్, సిరాజ్, ముస్తాఫా హర్షం వ్యక్తం చేశారు. ముస్లీం మైనార్టీలకు తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్‌కు అదేవిధంగా పినపాక నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రభుత్వ విప్ రేగాకాంతారావుకు ముస్లీం మైనార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నవరాత్రి పూజలు

**- కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న డీఎస్పీ ఎస్వీ.రాఘవేంద్రరావు**

మణుగూరు,(ప్రభాతవార్త), సెప్టెంబర్30 :

మండలంలోని రామానుజవరం గ్రామంలో దేవీనవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మణుగూరు డీఎస్పీ ఎస్వీ.రాఘవేంద్రరావు శుక్రవారం కరకదుర్గా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో డీఎస్పీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రమేష్, శంకర్, వెంకటేశ్వరరావు, ప్రశాంత్, నర్సింహారావు, సాయి తదితరులు పాల్గొన్నారు.



### దళితుల కమ్యూనిటీహాలుకు

## నిధులు మంజూరుపట్ల హర్షం

**-సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కోటా శ్రీనివాసరావు**

మణుగూరు,(ప్రభాతవార్త), సెప్టెంబర్30 :



మణుగూరులో దళితుల కమ్యూనిటీహాల్స్ కోసం రూ.50లక్షలు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కోటా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. దళితుల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. మణుగూరులో దళితుల కమ్యూనిటీహాలు ఏర్పాటుచేయాలని నివేదిక పంపిన మేరకు రూ. 50లక్షలు మంజూరుచేసిన సీఎం కేసీఆర్‌కు, ఇందుకు ప్రత్యేక చొరవతీసుకున్న ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ భవనానికి నిధుల మంజూరుట్ల హర్షం

మణుగూరు,(ప్రభాతవార్త), సెప్టెంబర్30 :



మణుగూరు మండలంలో బీసీ భవననిర్మాణానికి రూ. 50లక్షలు రాష్ట్రప్రభుత్వం మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టీఆర్ఎస్‌పార్టీ బీసీసెల్ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం కేసీఆర్, ప్రభుత్వవిప్ రేగా చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్‌పార్టీ మణుగూరు మండల అధ్యక్షులు ముత్యం బాబు, కార్యదర్శి బొలిశెట్టి నవీన్, బీసీసెల్ మండల అధ్యక్షులు అడపా శ్రీను, బోశెట్టి రవి, ముద్దంగుల కృష్ణ, హర్షవర్ధన్, రామారావు, సురేంద్రపటేల్, శ్రీను, వెంకటేశ్వరరావు, టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎన్.ఎస్.రాజు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, ఎడ్ల ప్రసాద్, రాహుల్, పాకాల రమాదేవి, తుంగల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్, కొత్త మండలాలు ఏర్పాటు చేయాలి

**- అఖిలపక్ష సమావేశంలో డిమాండ్**

<u>ఇల్లెందు, ప్రభాతవార్త :</u>
చారిత్రాత్మకమైన ఇల్లెందు ఒకప్పుడు సింగరేణి బొగ్గు గనుల వల్ల దక్షిణ భారతదేశంలో వెలుగులు విరజిమ్మిందని, నేడు బొగ్గు గనులు మూతపడి వెలవెల పోతున్నాయిన ఇల్లెందు రెవిన్యూ డివిజన్, కొమరారం, సుదిమళ్ల, బోడు కొత్త మండలా సాధన కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం ఇల్లెందు పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో అఖిలపక్షం సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా తెలంగాణ ఏర్పడ్డాక 2016లో జిల్లాల పునర్విభజనతో ఇల్లెందు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో రెండు



భద్రాద్రి కొత్తగూడెంలో, మరో రెండు మహబూబాబాద్‌లోకి, ఒకటి ఖమ్మం జిల్లాలోని పోయి మొండెంగా నిర్జీవమైందని అభిప్రాయ పడ్డారు. ఇది నాటి నుంచి నేట వరకు మన ప్రజా ప్రతినిధులకు కనబడటం లేదా.. మన ముఖ్యమంత్రికి మన ప్రాంతం అసలే పట్టదా అన్న అనుమానం వస్తుందని అంటున్నారు. ఏ అవకాశమొచ్చినా సిద్దిపేట, సిరిసిల్ల, ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలకే అభివృద్ధిని కేటాయిస్తున్నారని విమర్శించారు. ఇల్లెందుకు నాటి పూర్వ వైభవం రావాలంటే ఇల్లెందును రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడంతో పాటు, బోడు, కొమరారం, సుదిమళ్లలను కొత్త మండలాలుగా ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని అన్నారు. కార్యక్రమంలో ఇల్లెందు రెవిన్యూ డివిజన్, కొత్త మండలాల సాధన కమిటీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, కన్వీనర్ అబ్దుల్ నబి, సీపీఎం నాయకుడు దేవులపల్లి యాకయ్య, సీపీఐ నాయకుడు బంధం నాగయ్య, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకుడు నాయిని రాజు, టీఆర్ఎస్ నాయకుడు పీవీ కృష్ణారావు, కాంగ్రెస్ నాయకులు పులి సైదులు, దొడ్డా డానియల్, టీడీపీ నాయకులు చందావత్




## సీజన్‌లో వచ్చే వ్యాధులపై అవగాహన



<u>టేకులపల్లి, ప్రభాతవార్త:</u>
వర్షాకాల సీజన్‌లో వచ్చే వ్యాధులపై సులానగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆద్వర్యంలో ఎర్రాయిగూడెంలో గ్రామస్తులకు అవగాహన శుక్రవారం కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో వైద్యశిభిరం నిర్వహించి 45మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న 4గురికి రక్త పరీక్షలు సేకరించి మందులను పంపిణి చేశారు. ఆనంతరం గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి దోమల మందును పిచికారి చేయించారు. కార్యక్రమంలో వైద్యాధికారి విరుగు నరేష్ , ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ , సూపర్‌వైజర్లు నాగుబండి వెంకటేశ్వర్లు, ఏఎన్‌యం స్రవంతి, సురేందర్, ఆశకార్యకర్తలు సుజాత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# తప్పుల తడకగా లాభాల వాటా



<u>ఇల్లెందు, ప్రభాతవార్త :</u>
సింగరేణి సంస్థకు వచ్చిన లాభాల వాట తప్పుల తడకగా వెల్లడించారని ఐఎన్‌టీయూసీ ఇల్లెందు వైస్ ప్రెసిడెంట్, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మహబూబ్ ఆరోపించారు. శుక్రవారం ఇల్లెందు పట్టణంలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మట్లాడుతూ సింగరేణి లాభాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ డబ్బులను ప్రభుత్వం వాడుకోవడం జరుగుతుందన్నారు. సియారీస్, డీఎంఎఫ్ నిధులు రూ.2900 కోట్లు మళ్లించినట్లు ఆయన తెలిపారు. సింగరేణి వాస్తవ లాభాల వాటా ప్రకటిస్తే కార్మికులకు చాలా ప్రయోజనం జరిగేదని అన్నారు. సీఎం విమానం కొరకు రూ.100 కోట్లు కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. సంస్థ అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న కార్మికులకు పాలాభిషేకం చేయాలని, ముఖ్యమంత్రి చిత్రపటానికి కాదని సూచించారు. గత సంవత్సరం నూతన గనుల కొరకు కేటాయించిన నిధులు ఏమయ్యాయని, గనులు ఎక్కడున్నాయని ప్రశ్నించారు. కార్మికులు ఆలోచించి టీబీజీకేఎస్‌ను వీడి ఐఎన్‌టీయూసీలో చేరాలని పిలుపునిచ్చారు. దీపావళి బోనస్‌ను కేవలం రూ.4 వేలు పెంచడం మంచిది కాదన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ కొరకే సింగరేణి సంస్థ రూ.కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయిన పక్షంలో సింగరేణి సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమ నెలకొల్పడం జరుగుతుందని ప్రగల్బాలు పలకడం జరిగిందని విమర్శించారు. జెన్‌కో నుంచి సింగరేణి సంస్థకు రావాల్సిన సొమ్ము ప్రభుత్వం మాఫీ చేయడం వల్ల కార్మికుల వేతనాల కొరత సంస్థ అప్పులు తేవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. టీబీజీకేఎస్ కుల సంఘంగా మారిందని, టీబీజీకేఎస్ అధ్యక్షుడు వయస్సు రీత్యా కార్మికుల సమస్యలపై మాట్లాడి న్యాయం చేసే పరిస్థితి లేదని ఆరోపించారు. విలేకరుల సమావేశంలో నాయకులు ఈర్యానాయక్, అన్వర్, పవన్, అఖిల్, వెంకటనారాయణ, ఎండి ఇబ్రహీం, వర్మ, రహమాన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఉత్సవాల్లో చీరలు పంపిణి

<u>టేకులపల్లి, ప్రభాతవార్త:</u>



మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో బతుకమ్మ ఉత్సవాల్లో ఎల్‌టి ఎస్టీ ఎంప్లాయిస్ ఆసోసియేషన్ సభ్యులు చీరలను బహుకరించారు. ప్రధాన బహుమతి గుండా చంద్రకళ, రెండవ బహుమతి మావునూరి అమృత, మూడవ బహుమతి కూరపాటి వీరకుమారిలకు బహుమతులను ఆసోసియేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో ఎల్‌టి ఎస్టీ ఆసోసియేషన్ సభ్యులు బోడ గన్న, భూక్య బన్సిలాల్, మంగీలాల్, గుగులోత్ నరేందర్, గుగులోత్ భద్రు, బతుకమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు ఆమెడ రేణుక, చంద్రగిరి, నాగమణి, కేశ, పద్మజ, బండ్ల రజని, వార్డు సభ్యురాలు గుండా సుచరిత పాల్గొన్నారు.

### సీపీఐ జాతీయ మహాసభల విజయవంతానికి ప్రచారం

<u>ఇల్లెందు, ప్రభాతవార్త :</u>
అక్టోబర్ 14 నుంచి 18 వరకు విజయవాడలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 24వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం ఏఐటీయూసీ ఆద్వర్యంల ఇల్లెందు పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లెందు పట్టణ కేంద్రంలో ఉన్న జీసీసీ గోడౌన్ వద్ద మహాసభకు సంబంధించిన కూపన్లు నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, సీపీఐ పట్టణ కార్యదర్శి బంధం నాగయ్యలు మాట్లాడుతూ ఆయా ప్రాంతంలోని నాయకులు బాధ్యత తీసుకొని అక్టోబర్ 14న విజయవాడలో జరిగే మహాసభకు హమాలీ వర్కర్స్ యూనియన్ నుంచి అధిక సంఖ్యలో జన సమీకరణ చేయాలని, మహాసభ జయప్రదం కోసం ప్రతి ఒక్కరూ బాద్యతగా పనిచేయాలని కోరారు. 14న జరిగే



బహిరంగ సభ, ప్రదర్శనలో హమాలీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు నిధి సమీకరణాల కూపన్లు సేల్ చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు రామ్మూర్తి, పోలు శ్రీకాంత్, బైరవేని సదానందం, వెంకటస్వామి, గాంధీ, కట్టయ్య, కుమార్, వీరన్న, బిక్షపతి, సమ్మయ్య, సాంబరాజులు పాల్గొన్నారు.

## చిన్నారులకు కుమారి పూజ



<u>ఇల్లెందు, ప్రభాతవార్త :</u>
దసరా నవరాత్రులను పురస్కరించుకొని ఇల్లెందు పట్టణంలోని కళాసిబస్తీలో గల పాత శివాలయంలో శుక్రవారం చిన్నారులకు కుమారి పూజను ఘనంగా నిర్వహించారు. చిన్నారులను బాల త్రిపుర సందరి అమ్మవారి రూపంగా భావించి భక్తి శ్రద్దలతో పూజించడం జరిగిందని శివాలయ పూజారి లక్ష్మినరసింహా చార్యులు తెలిపారు. కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ పాబోలు స్వాతి మణికిరణ్, యెలుగూరి హేమ, పుల్లూరు ఉమా, గౌరిశెట్టి లావణ్య మహిళలు పాల్గొన్నారు.

# సీతారామాంజనేయ గ్రంథాలయానికి పూర్వ వైభవం తీసుకొస్తాం

<u>ఇల్లందురూరల్,ప్రభాతవార్త:</u>
స్వాతంత్రోద్యామానికి ముందు 1939లో పట్టణంలోని అంబజార్ గాంధీచౌక్ వద్ద ఏర్పటు చేయబడిని సీతరామాంజనేయ హిందువర్తక గ్రంథాలయానికి పూర్వవైభవం తీసుకోని వచ్చేందుకు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ నడుం బిగించిందని గ్రంధాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మురళీ,గౌరవ సలహదారుడు డాక్టర్ సుధాకర్ తెలిపారు.శుక్రవారం గ్రంథాలయలంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో వారు పాల్గొని మాట్లాడారు. 1939లో ఏర్పాటు చేయబడిన ఈ గ్రంథాలయం 1981 వరకు రాజయ్య నేతృత్వంలో నిర్వహించబడిందన్నారు. తదనానం తరం నిర్వహణ లోపం మూలన శిథిలావస్థకు చేరకుందన్నారు.ఈ క్రమంలోనే గ్రంథాలయంలో చోరి జరిగి అనేక పుస్తకాలు పోయ్యాయన్నారు.తిరిగి 2004లో వాడుకలోకి తీసుకొని వచ్చామన్నారు.ఈ క్రమంలోనే నిర్వహణ కమిటీని ఎన్నుకుట్ల తెలిపారు.అధ్యక్షుడిగా మురళీ,ప్రధాన కార్యదర్శిగ జుగల్ కిషోర్, కోశాధికారిగా కొప్పురావురి భాస్కర్‌రావును ఎన్నుకున్నట్లు తెలిపారు.వీరి అధ్వర యంలో నూతననం నిరి మించిన ఈ గ్రంథాలయాన్ని అధునీకరించటంతో పాటు,నేటి సాకేతిక పరిజ్ఞానాకి అనుగుణంగ డిజిటల్ లైబ్రరీని సైతం అందుబాటులోకి తీసుకోని రానున్నట్లు తెలిపారు.నేటి పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను,ఇంటర్,డిగ్రీ విద్యార్థులకు అసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.వీటితోపాటు రెండు అదునాతన



కంప్యూటర్లు సైతం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.నూతన అహంగులతో ఈ నెల 2వ తేదిన ఉదయం 10:30 గంటలకు ఎమ్మెల్యే హరిప్రియచేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో చందా చంద్రశేఖర్,గౌరిశెట్టి పురుషోతం పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ ఆస్పత్రి ఏరియాలో విద్యుత్ అంతరాయం

<u>ఇల్లెందు, ప్రభాతవార్త :</u>
ఇల్లెందు పట్టణంలోని 11 కేవీ లైన్ విద్యుత్తు లైను మరమ్మతులు చేపడుతున్నందున కరెంట్ ఆఫీస్ నుంచి ఆంధ్రాబ్యాంకు వరకు గల ప్రాంతలో శనివారం విద్యుత్తు సరఫరా ఉండదని సంబంధిత ఏఈ తెలిపారు. మెయిన్ రోడ్డుతో పాటు సుభాష్‌నగర్, ఏపీఆర్ ఏరియా, 12,13,14,15,16 మున్సిపల్ వార్డుల్లో కూడా విద్యుత్తు అంతరాయం ఉంటుందన్నారు. ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉండే అంతరాయానికి అందరూ సహకరించాలని వారు కోరారు.

### లక్ష్మిదేవి రూపంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు

**ఇల్లందురూరల్,ప్రభాతవార్త:** 21 ఇంక్లైన్ భూగర్భ గని ప్రాంగణంలో ఉన్న దుర్గామాత అలయంలోని దుర్గాదేవి శుక్రవారం లక్ష్మిదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. . అమ్మవారికి లక్ష్మిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయపూజారి శేషాచార్యులు నిర్వహించిచారు.ఈ కార్యక్రమంలో అధికారులు ధనుంజయ్, నిర్వహకులు చెరుకు సారయ్య,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంటలను ధ్వంసం చేసిన అటవీ సిబ్బందిని అరెస్టుచేయాలి

-ఆదివాసీ మహిళలపై దాడిచేయడం హేయమైన చర్య-వివాదాల్లో ఉన్న భూములను వెంటనే జాయింట్ సర్వే చేయాలి

### ఆదివాసీ సేన డిమాండ్

అశ్వారావుపేట రూరల్, ¯ ప్రభాతవార్త: ఆదివాసీ గిరిజనులు తమ పోడుభూముల్లో వేసుకున్న పంటలను ధ్వంసం చేసిన అటవీ అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆదివాసీ సేన నాయకులు డిమాండ్‌చేశారు. శుక్రవారం మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామంలో గిరిజన మహిళపై దాడిచేసి బట్టలు పించడాన్ని, పంటలు



నాశనం చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. గిరిజనులను పరామర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ గత 40ఏళ్ళుగా సాగు చేసుకొని జీవనం సాగిస్తున్న ఆదివాసీలపై అటవీ అధికారులు దౌర్జన్యంకు పాల్పడ్డారని అన్నారు. అటవీ అధికారులు విచక్షణ కోల్పోయి పంటలను పాడు చేయడం, దాడులకు పాల్పడమే కాకుండా బూతులు తిడుతున్నారని వారు ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం వివాదాల్లో ఉన్న భూములను జాయింట్ సర్వేజరిపి ఆదివాసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కణితి వెంకటేష్, కుర్సం బాబూరావు, సహదేవుడు, వెంకటేష్ పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రీదేవి అలంకరణలో అమ్మవారు

### 108 సుమంగళీ స్త్రీలచే పూజలు

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: 47వ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం అమ్మవారు భక్తులకు శ్రీ గాయత్రీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలను పురస్కరించుకొని పురోహితుల ఆధ్వర్యంలో ఆలయంలో సామూహిక కుంకుమ పూజలను, సహస్ర నామార్చనలను నిర్వహించారు. వీటితో పాటు శ్రీచక్రవార్చన(సుహాసిని పూజ), 365 రాగి కలశాలతో 108 మంది సుమంగళీ స్త్రీలచే





వ న వ మా లి క ల త అభిషేకాలు, సుగంధాభిషేకాలు, సామూహిక లలిత సహస్రనామ కుంకుమార్చనలను అదే విధంగా స్థానిక రామాలయం వద్ద, ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద, డ్రైవర్ కాలనీలో, జంగారెడ్డిగూడెం రోడ్‌లోని కనక దుర్గమ్మ ఆలయం, శిరిడిసాయి బాబ ఆల యంలో నారంవారి గూడెం వి జ య ం బ ా వా ని అమ్మవారి ఆలయం, ఫైర్ కాలనీలో, గ ం ్రా ల చె ర ం వు సమీపంలో గల కనకదుర్గమ్మ ఆలయం వద్ద శరన్నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. మారుతీనగర్ కాలనీ ఆంజనేయస్వామి దేవాలయంలో, అటెండర్ కాలనీలో ఉత్సవాలను జరుపుతున్నారు.

# సామూహిక కుంకుమార్చనలు-దీపోత్సవాలతో సందడి

దమ్మపేట రూరల్ ప్రభాతవార్త : మండలంలో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్దలతో మహిళా భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. దసరా పండుగ పర్వదినం సందర్భంగా వివిద ఆలయాలలో శరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని గాంధీబొమ్మ సెంటర్‌లో యువకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవాలలో శుక్రవారం మహిళలచేత సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ప్రతి రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేక అర్చనలు భక్తితో జరుపుతున్నారు. రాత్రి





సమయంలో సామూహిక దీపోత్సవం కార్యక్రమం చేపట్టారు. వడ్లగూడెం ఆలయంలో ఆలయకమిటీ ఆధ్వర్యంలో, నాచారం భవానీ ఆలయంలో ప్రత్యేకంగా శరన్నవరాత్రి ఉత్సవాలను జరుపుతున్నారు. గణేష్‌పాడు అమ్మవారి ఆలయంలో భవానీ మాలాదారణ చేసిన భక్తులకు ప్రతిరోజూ మహాఅన్నదానం దాతలు నిర్వహిసు ్తన్నారు. అదేవిదంగా ప్రతి వాడలో అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేసి సాయంత్రం సమయంలో ఆడపడుచులు బతుకమ్మ సంబరాలు చేసుకుంటున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

## ఎమ్మెల్యేను ఆహ్వానించిన జమ్మిగూడెం వాసులు



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: మండల పరిధిలోని జమ్మిగూడెం గ్రామ ప్రజలు తమ గ్రామంలో జరుపుకునే బతుకమ్మ వేడుకలకు ముఖ్యఅతిధిగా రావల్సిందిగా స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావును శుక్రవారం ఆహ్వానించారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు 9రోజుల పాటు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈక్రమంలో మెచ్చా స్వగ్రామం తాటిసుబ్బన్నగూడెం వెళ్ళి ఆయనను ఆహ్వానించారు. కాగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు దానపు జగపతి, మహిళలు రెడ్డి లక్ష్మి, గణప పుల్లమ్మ, ధనలక్ష్మి, లక్ష్మి, పాపమ్మ, దాది చంటి, రావుల నాగయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాల తనిఖీ

దమ్మపేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు డిఐఓ డాక్టర్ నాగేంద్రప్రసాద్ నేతృత్వంలో దమ్మపేట మండలంలోని పలు ఆరోగ్య కేంద్రాలను, రక్తపరీక్ష కేంద్రాలను శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆర్తీకృష్ణ నర్సింగ్‌హోమ్ వారికి తగు అనుమతులు లేకుండా మేజర్ ఆపరేషన్‌లు చేస్తున్నందున వారికి షోకాజ్ నోటీస్‌లు అందజేశారు. ఈ నోటీస్ అందుకున్న ఆరు రోజులలోపు జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో వివరణ సమర్పించాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా వైద్యం, రక్తపరీక్షలు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. అదే విధంగా ఆర్‌ఎంపిలు స్థాయికి మించి వైద్యం చేయకూడదని సూచించారు. ఈ తనిఖీ బృందంలో సిహెచ్‌ఓ జి నాగభూషణం, హెచ్‌ఇ వై రమణారెడ్డి, ఎస్ వెంకటేశ్వరావు ఉన్నారు.




## జయలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు



దమ్మపేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: మండల పరిధిలోని నాచారం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ జగదాంబ సమేత జయ లింగేశ్వర స్వామి దేవాలయంలో ములకలపల్లి జెడ్పీటిసి సున్నం నాగమణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం జయలింగేశ్వర స్వామి దేవాలయంలో పురోహితుల ఆధ్వర్యంలో హోమాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీకటి శ్రీనివాసరావు కన్నయ్య, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## వాగొడ్డుగూడెంలో పోడు పోరు

గిరిజనులకు-అటవీ అధికారులకు ఘర్షణ

సంఘటనా స్థలానికి చేరుకున్న సిఐ



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: అశ్వారావుపేట మండలంలో పోడు పోరు కొనసాగుతుంది. శుక్రవారం కూడా మండలంలో అటవీ అధికారులకు, ఆదివాసీ గిరిజనులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామంలో పోడుభూమిలో నాగళ్ళతో దున్ని గింజలు వేస్తున్న నేపథ్యంలో అటవీ అధికారులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య తోపులాటలు జరిగాయి. దీంతో అక్కడ మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తోపులాటల నేపథ్యంలో ఓ మహిళ సొమ్మసిల్లి పడిపోయింది. కాగా సమాచారం అందుకున్న సిఐ బాలకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకొని పోడు సాగుదారులతో మాట్లాడారు.

## కుల మతాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి



అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 30 ప్రభావార్త: కుల, మతాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఐఎంఎల్ ప్రజాపందా నాయకులు గోకినేపల్లి ప్రభాకర్ పిలుపు నిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని నారాయణపురం కాలనీ, నందిపాడు గ్రామాలలో కులనిర్మూలన ఆచరనాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ సమాజ ప్రారంభ కాలంలో కులాలు లేవని తర్వాత కొంతమంది స్వార్థం వలన వర్ణ వ్యవస్థ ఏర్పడిందన్నారు. కాలక్రమంలో వృత్తులను బట్టి కుల వ్యవస్థ ఏర్పడగా 1873లోనే మహాత్మ జ్యోతిరావుపూలే కుల నిర్మాలన కోసం పోరాటం చేశారని అన్నారు. ఈ క్రమంలో నారాయణపురంలో సహపంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజు, బాడిస లక్ష్మణరావు, కుంజా అర్జున్, మల్లేషు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటపతిరాజు సేవలు మరువలేనివి



**వైరా, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** వైరా మండల పరిషత్ అధికారిగా, వైరా మున్సిపాలిటీ ఇంచార్జి కమీషనర్గా విధులు నిర్వహించిన ఎన్.వెంకటపతిరాజు శుక్రవారం స్వచ్ఛందంగా పదవీవిరమణ చేశారు. వైరఆ మండల పరిషత్ అధ్యక్షురాలు పావని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటరీ సభ్యులు నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే రాములునాయక్, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటపతిరాజును సనానమనించిన అనంతరం పలువురు మాట్లాడుతూ విధి నిర్వహణలో తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపుని సంపాదించుకొని ప్రజల మన్ననలను పొందిన అధికారి వెంకటపతిరాజు అన్నారు. సర్వీస్ ఉన్నప్పటికీ స్వచ్ఛందంగా తనంతట తానే పదవీవిరమణ చేసిన వెంకటపతిరాజు సేవలు ఎప్పుడు ప్రజల మనసునసలో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ రాష్ట్ర, జిల్లా ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు, మార్క్ఫెడ్ రాష్ట్ర వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, పోటు రంగారావు, వైరా మున్సిపాల్ ఛైర్మన్ జైపాల్, వైస్ ఛైరనమన్ ముళ్ళపాటి సీతారాములు, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ బిడికె.రత్నం, మాజీ వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ గుమ్మా రోశయ్య, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్రావవు, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, సర్పంచ్ల సంఘం అధ్యక్షులు రామారావు, పలువురు కౌన్సిలర్లు, సర్పంచ్లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ బతుకమ్మలకు క్యాష్ అవార్డులు





**వైరా, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** వైరా లయన్స్క్లబ్ ఆధ్వర్యంలో గాంధీచౌక్లో లక్ష్మీగణపతి ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన బతుకమ్మ పోటీల్లో ఉత్తమ బతుకమ్మలకు క్యాష్ అవార్డులు అందజేశారు. క్యాష్ అవార్డులో మొదటి ఉత్తమ బతుకమ్మ రూ.2116లను జాలాది ఉమ అందుకున్నారు. రెండో క్యాష్ అవార్డు రూ.1116లు సాదుల తిరుమల, మూడో క్యాష్ అవార్డు నాళ్ళ మాధవి రూ.516లను, కన్సొలేషన్ స్పెషల్ బహుమతిని మాదినేని నాగరాణి అందుకున్నారు. ఈ క్యాష్ అవార్డులను డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, నంబూరు రామారావు, గజ్జల కృష్ణమూర్తి అందజేశారు. కన్సొలేషన్ బహుమతులను కొప్పురావూరి ఝాన్సి అందించారు. మాదినేని సునీత, రాయపూడి రజని, నంబూరు మధు చేతుల మీదుగా అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా రంగా వాసవి, రాయపూడి రజని, నూకల అన్నపూర్ణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ మిట్టపల్లి నాగి, కోశాధికారి మిట్టపల్లి నాగేశ్వరరావు, లయన్స్ సభ్యులు పెనుగొండ ఉపేందర్రావు, మిట్టపల్లి శివనారాయణ, కొణతాలపల్లి సుబ్బారావు, రంగా సత్యనాం ాయణ, మిట్టపల్లి రమణ, పుప్పాల అనంత రామయ్య, పెరుమాళ్ళ పద్మావతి, ఏపూరి రాజారావు, వై.బుచ్చిరామారావు పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో కుంకుమ పూజలు



**వైరా, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** వైరా కోదండ రామాలయంలో దసరా శరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా శ్రీమహాలక్ష్మి అమ్మవారి అలంకారం రోజున రామాలయం కమిటీ వారి ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో కుంకుమ పూజల్లో పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సాయిమణికంఠ భజన బృందం మహిళలు నూకల అన్నపూర్ణ, రంగా వాసవి, మాదినేని సునీత, మిట్టపల్లి మహాలక్ష్మి, రాయపూడి రజని, మంజుల, వజినేపల్లి సునీత తదితరులు పూజ సామాగ్రిని అందజేశారు. రామాలయంలో అన్నదానం నిర్వహిస్తామని మిట్టపల్లి శ్రీనివాసరావు, మాదినేని కిషోర్ తెలిపారు.

## సీఆర్పీలకు జీతాలు చెల్లించాలి

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** దసరా పండుగను సంతోషంగా జరుపుకొనునట్లు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లకు (సీఆర్టీ) ఈ సంవత్సరం మే నెల నుండి చెల్లించాల్సిన జీతాలు, 30 శాతం పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి.రాజు, జీ.హరిలాల్ శుక్రవారం ఐటిడిఏ పీవో గౌతమ్పోట్రును కలిసి వినతిపత్రం ద్వారా కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ హస్టల్ హస్టల్స్ అన్నింటిని ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్ట్ చేసి తొలగించబడిన సీఆర్టీలను విధులలోనికి తీసుకోవాలని, మహిళా సీఆర్టీలకు 120 రోజులు మెటర్నిటి సెలవులకు అనుమతించాలని,. ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులకు కేటాయించిన అదనపు విధుల వలన విద్యార్థులు స్థాయిని అంచనా వేసి బోధించే సమయం ఉపాధ్యాయులకు సరిపోవడం లేదని, ఈ ప్రబావం భవిష్యత్తులో 10వ తరగతి ఫలితాలపై చూపుతుందని ప్రాజెక్టు అధికారికి వివరించారు. సీఆర్టీలకు జీతం బడ్జెట్ను త్వరలో తెప్పించి చెల్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పీవో తెలిపారుజఈ కార్యక్రమంలో జే.రాంబాబు, టి.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మారామచంద్రస్వామి వారి ఆలయం వద్ద శ్రీదేవీశరన్నవరాత్రులు





**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీఆత్మారామచంద్రస్వామి వారి దేవాలయ ప్రాంగణంలో దసరా పండుగను పురస్కరించుకుని శ్రీదేవీశరన్నవరాత్రులను వైభవంగా నిర్వహిస్తున్నారు. శరన్నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం లలిత త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. సాయంత్రం మహిళలు అలిగిన బతుకమ్మ సందర్భంగా సహస్ర దీపారాధనతో మహిళలు ఆటపాటలు ఆడి భక్తిశ్రద్దలతో అమ్మ వారిని పూజించారు. దుమ్ముగూడెం యూత్ నిర్వహిస్తున్న శ్రీదేవీశరన్నవ రాత్రుల సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, యువకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శివాలయంలో ఆకట్టుకున్న భజన కార్యక్రమం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** డబ్ల్యూ.ఎల్.రేగుబల్లిలో దసరా పండుగను పురస్కరించుకుని పాండవకృష్ణ భజన మండలి శుక్రవారం నిర్వహించిన భజనలు భక్తులను ఆకట్టుకున్నాయి. శివాలయం వద్ద అమ్మవారి శరన్నవరాత్రులు నిర్వహిస్తూ నిత్యపూజలను జరుపుతున్నారు. ఆలయ పూజారి సరోజిని దేవీ ఆధ్వర్యంలో పాండవకృష్ణ భజన మండలి అద్యక్షుడు జెట్టి వెంకటరాజు సమక్షంలో భజన బృందం పాటలను ఆలపించారు. భక్తుల కోరికలను తీర్చే అమ్మగా భక్తుల హృదయాల్లో నిలిచిన కనకదుర్గ అమ్మవారికి సేవలు చేయడం ఎంతో ఆనందం తృప్తినిచ్చిందని, భజన బృందం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాణి, సరోజిని, సావిత్రి, జానకమ్మ, పాల్గొన్నారు.




## అబివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**వైరా, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** వైరా మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక ఇండోర్ స్టేడియంలో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ భవన సదుపాయాన్ని, మాంసాహార మార్కెట్ను, షాదీఖానా మరుగుదొడ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ ఛైరనమన్ సూతకాని జైపాల్, వైస్ ఛైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మున్సిపాల్ కమీషనర్ వెంకటపతిరాజు, టౌన్ ప్రెసిడెంట్ దార్న రాజశేఖర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ముష్టిబండలో రోడ్డు ప్రమాదం

### ఆగకుండా వెళ్ళిన డిసిఎం వ్యాన్ ఆంధ్రాసరిహద్దులో పట్టుకున్న పోలీస్లు



**దమ్మపేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఓ వాహనాన్ని ఢీ కొన్న డిసిఎం వ్యాన్ ఆగకుండా వెళ్ళిపోయింది. వెంటనే సమాచారం అందుకున్న దమ్మపేట ఎస్ఐ శ్రావణ్కుమార్ వాహనాన్ని వెంబడించి ఆంధ్రా సరిహద్దు చెక్పోస్టు వద్ద డిసిఎం డ్రైవర్ను తన సిబ్బందితో ఎస్ఐ పట్టుకున్నారు.

## వ్యవసాయ ఋణాలకు వడ్డీ చెల్లించి రెన్యువల్ చేసుకోవాలి



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్)లో రైతులు తీసుకున్న వ్యవసాయ ఋణాలకు వడ్డీ చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని పీఏసీఎస్ ఛైర్మన్ కిలిమి ఎల్లారెడ్డి రైతులకు తెలిపారు. పీఏసీఎస్ మహాజన సభ శుక్రవారం కార్యాలయ ఆవరణలో జరిగింది. సంఘం జమ ఖర్చుల వివరాలు ది.01.04.2022 నుండి ది.30.09. 2022 వరకు సభ ఆమోదించింది. ఛైర్మన్ ఎల్లారెడ్డి మాట్లాడుతూ .. రైతులు సకాలంలో వ్యవసాయ ఋణాలు చెల్లించాలని, తీసుకున్న ఋణాలకు వడ్డీ చెల్లించి రెన్యువల్ చేయించుకోవాలని ,. ద్విచక్ర వాహనాల ఋణాలు తీసుకున్న రైతులు అప్పులు చెల్లించని యెడల జప్తు చేయబడతాయని సభ్యులకు వివరించారు. ఈ మహాజన సభలో పాలక వర్గ సభ్యులు యలమంచి శ్రీనివాసరావు, బొల్లి సూర్యచంద్రరావు, ఆకుల లక్ష్మీపతిరావు, కాలువ పూర్ణయ్య, పాయం చలపతి, పిచోడి వెంకటేష్, ఉబ్బా భద్రయ్య, చాట్ల సరోజినిదేవీ, సంఘ సీఈవో, యు.ముత్తయ్య, కార్యాలయ సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమ యాదవులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



*పెనుబల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

గొల్ల కురుమ యాదవులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని గొర్రెల, మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు అన్నారు. మండల పరిధిలోని పాత కుప్పెనకుంట్ల గ్రామంలో జిఎంపిఎస్ ఆధ్వర్యంలో వర్దెబోయిన కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గాయం తిరుపతిరావు మాట్లాడుతూ గొల్ల కురుమ యాదవులు ఆర్థిక స్థోమత లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, కానీ ప్రభుత్వం గొర్రెల పంపిణీలో భాగంగా ఒక్కొక్కరికి రూ. 43,750/-లు కట్టించుకుని నెలలు గడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని చాలా కుటుంబాలు ఇల్లు గడవని పరిస్థితిలో ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, కానీ ప్రభుత్వం జీవో ఇచ్చిన వెంటనే వడ్డీలకు తెచ్చి మరీ డబ్బులు కట్టారు కానీ నెలలు తరబడుతున్నా ప్రభుత్వం వారిని పట్టించుకోవడం లేదని ప్రభుత్వం వెంటనే నగదు బదిలీ ద్వారా డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు. ఇంకా చాలా మంది డబ్బులు కట్టుకోలేని పరిస్థితి ఉండి కట్టుకోలేదన్నారు. ఇక్కడ ఉన్నటువంటి జీవోల పేరుతో టైం అయిపోయిందని చెబుతామన్నారు కానీ ఇంత వరకు ప్రభుత్వం ఏ టైం వరకు కట్టాలో కూడా చెప్పలేదని వారన్నారు. మీరిచ్చే సబ్సిడిల పేరుతో వారి పేర పెద్ద మొత్తంలో అమౌంట్‌ని బ్యాంకు వద్ద జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిపిఎస్ నాయకులు వర్దెబోయిన శ్రీనివాసరావు, ముతరాటపు శ్రీను, తోట సుబ్బారావు, కృష్ణ, వెంకటేశ్వరరావు, నాగరాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



*పెనుబల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

ఏఐటీయూసి ఖమ్మం జిల్లా 16వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసి జిల్లా సహాయ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం వియం. బంజర్ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ ఈ జిల్లా మహాసభలలో దేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపైన భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్లు చెప్పారు. దేశంలో బిజేపి ప్రభుత్వం కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మికుల హక్కులను హరించే విధంగా ఉందని, ఆ చట్టాలు ఇంప్లిమెంట్ చేస్తే కార్మికులపై పెనుభారం పడనుందని, 8 గంటలు పనివేళల నుండి 12 గంటల వరకు పనిభారం పెరగనుందని, గత పోరాటాలతో సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని బిజేపి పాలకులు తుంగలో తొక్కారని విమర్శించారు. కార్మిక లోకాన్ని సంఘటితపరచి ఈ బిజేపి తెచ్చిన నల్లచట్టాలను రద్దు కోరుతూ కార్మిక వర్గాలు చైతన్యమై పోరాటాల్లో పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు శేఖర్, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, తడికమళ్ళ యోబు పాల్గొన్నారు.

# తీర్మానాలకే పరిమితమైన మండల సర్వసభ్య సమావేశం

## -సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండండి : జడ్పి సిఇఓ అప్పారావు





*తల్లాడ, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30*

మూడునెలల కోసారి జరిగే మండల పరిషత్ సర్వసభ్యసమావేశం నిదులు లేక ప్రతిపాదనలకే పరిమితమైంది. రాష్ట్ర ప్రబుత్వం ఎంపిటిసిలకు నిదులిస్తామని చెప్పి నేటి వరకు కార్యాచరణ రూపొందించకపోవడంతో మండల పరిషత్ సమావేశానికి హాజరైన ప్రతినిధులు టీలు,సమోసాలకే పరిమితం కావాల్సి ఉండగా సభకు అధ్యక్షత వహించిన ఎంపిపి దొడ్డా శ్రీను అభివృద్ధి పనులకు నిదులు మంజూరి చేయాలని ప్రతిపాదనలతో సమావేశాలను సద్వినియోగం చేస్తున్నారు. ఈ సందర్బంగా జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారి వి.వి అప్పారావు మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో ప్రజలు పారిశుధ్యం, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. స్తానిక వైద్యులు కూడా ఎప్పటికపుడు ఆరోగ్య సిబ్బంది చేత ప్రజలకు అవగాహన పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి దిరిశాల ప్రమీల, వీరమోహన్‌రెడ్డి, వెంకట్‌లాల్, రవీంద్రారెడ్డి, కిష్టకుమారి, డాక్టర్ నవ్యకాంత్, ఎఈలు రాజేష్ ఆయేషా, తాజుద్దీన్ పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలి



*తల్లాడ, ప్రబాతవార్త, సెప్టెంబర్ 30*

తల్లాడ మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోగల షుగర్‌కి సంబంధించిన ఇన్సులిన్ ఇంజక్షన్ అందుబాటులో లేకపోవడం వల్ల మండలంలోని షుగర్ వాౄదిగ్రస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారని డివైఎఫ్ఐ జిల్లా కమిటి తెలిపింది. ఆసుపత్రిలో డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కమిటి కోరింది. మండలంలో ఏకైక హాస్పిటల్‌లో డాక్టర్లు,సిబ్బంది 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని, ప్రజల కష్టాలను డిఎంహెచ్ఓ కార్యాలయ అధికారి మోతయ్యకు వినతి పత్రం అందజేసారు. దీనికి అదికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కార మార్గాలను చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా ఉపాధ్యక్షులు సత్తెనపల్లి నరేష్, జిల్లా సహాయ కార్యదర్శి కూరపాటి శ్రీను, జిల్లా సభ్యులు కొంగరి నవీన్, రావులపాటి నాగరాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ గారూ.. మాకు న్యాయం చేయండి

### -కలెక్టర్ కారు ముందు గ్రామస్తుల ఆవేదన

*తల్లాడ, ప్రబాతవార్త, సెప్టెంబర్ 30*



తమ రోడ్డును ఎవరూ పట్టించుకోవడం లేదని మీరైన కారు దిగి మాకు న్యాయం చేయాలని కొడవటిమెట్టలో కార్యక్రమం ముగించుకుని తిరిగి వెళ్తుండగా ఇద్దరు వ్యక్తులు కలెక్టర్ కారు ముందు భైఠాయించి తమ గోడు వెళ్లబోసుకున్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వెళ్తుండగా రెడ్డిగూడెం సరిహద్దుల్లో కాంపల్లి వెంకట్‌తోపాటు మరో వ్యక్తి రోడ్డుకు అడ్డంగా కూర్చుని నిరసన తెలుపుతుండగా అది చూసిన కలెక్టర్ కారును ఆపగా కలెక్టర్ అంగరక్షణకుడు వెంటనే వారి వద్దకు వచ్చి విషయం ఏదైనా ఉంటే కలెక్టర్‌తో చెప్పమని కోరగా వారు రెండు చేతులు జోడించి తాము ఉండే ఇంటిని పరిశీలించమని ప్రాధేయపడ్డారు. తాము నివాసం ఉండే రోడ్డు ఆక్రమణలకు గురైందని చెప్పగా వెంటనే కలెక్టర్ జడ్పిసిఇఓ, తాహశీల్దార్, ఎండివో, ఎంపివోలను వెళ్లి పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.




## అభివృద్ధి పనుల పురోగతిని తనిఖీ చేసిన కలెక్టర్



*కల్లూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

కల్లూరు మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శుక్రవారం పర్యటించి, అభివృద్ధి పనుల పురోగతిని తనిఖీ చేశారు. రూ. 64 లక్షల అంచనాలతో మన ఊరు మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత నిచ్చి, మన ఊరు మన బడి కార్యక్రమం రూపొందించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పాఠశాలలో తరగతి గదులు, డైనింగ్ హాల్, టాయిలెట్ల మరమ్మత్తులు, విద్యుత్ పనులు, ప్రహారిగోడ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. తరగతి గదుల్లో ఫ్యాన్‌లు, మంచి వెలుతురు ఉండాలని, మొదటిగా వెంటనే ఈ పనులు పూర్తి చేయాలని ఆయన అన్నారు. అనంతరం రూ. 3.40 కోట్లతో చేపడుతున్న నూతన స్టేడియం నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీ పడవద్దని అన్నారు. అధికారులు పనుల పురోగతిపై రోజువారీ సమీక్ష చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, డిఇఎఓ ఎస్. యాదయ్య, పీఆర్ ఇఇ చంద్రమౌళి, మండల ప్రత్యేక అధికారి సునీత, ఎంపిడిఓ మహాలక్ష్మి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాంఘీక దురాచారాలపై పోలీస్ కళాజాత



*కల్లూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సాంఘీక దురాచారాలు, పలు అంశాలపై శుక్రవారం రాత్రి కళాజాతా కార్యక్రమం నిర్వహించారు. వేధింపులు, సైబర్ క్రైం, మద్యపానం, వరకట్న వేధింపులు, అత్యాచారాలు, పోలీస్ చట్టాలు, చర్యలు, జూదం, పేకాట, కోడిపందాలు, సామాజిక వ్యతిరేక కార్యకలాపాలు, సమాజ చైతన్యం కోసం సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాలు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పోలీస్ జనజాగృతి కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే సామాజిక వ్యతిరేక కార్యకలాపాలు, హెల్మెట్ భద్రత, ప్రాణ రక్షణ తదితర అంశాలపై ప్రత్యక్షంగా కళారూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి రూరల్ సీఐ అనూక్, ఎస్సై కొండలరావు, సర్పంచ్ కృష్ణవేణి, వైస్ ఎంపిపి బుర్రి భవాని, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, ప్రముఖులు, యువతీ యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మల్లవరంలో చర్చి ప్రారంభం

*తల్లాడ, ప్రబాతవార్త, సెప్టెంబర్ 30*



మండల పరిధిలోని మల్లవరంలో నూతనంగా నిర్మించిన చర్చిని ఆర్‌సిఎం జిల్లా పీఠాధిపతి ఒండు బాల ప్రారంభించారు. కాలనీలో ప్రజల బాగస్వామ్యంతో నిర్మిస్తున్న దేవాలయ ప్రారంభోత్సవానికి పలువురు గురువులు,,సిస్టర్లు అభిమానులు ఆశీర్వాదాలు పొందారు ఈ కార్యక్రమంలో సురేష్, మేడి రామారావు, అద్దంకిగోపాలకృష్ణ పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం, మార్కెట్ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా

## -పదవీ బాధ్యతలు చేపట్టిన ఏఎంసి చైర్మన్ శాంత

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*
రైతుల సంక్షేమం కోసం, మార్కెట్ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తానని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంత వెల్లడించారు. శుక్రవారం పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సమక్షంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు నూతన పాలకవర్గం చైర్మన్ నంబూరి శాంత పదవీ భాద్యతలు చెపట్టారు. అలాగే, వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్‌చైర్మన్‌గా కట్టా రామిరెడ్డి, పాలకవర్గం డైరక్టర్‌లుగా గందరపు నాగేశ్వరరావు, సయ్యద్ మస్తాన్, గడ్డం లక్ష్మయ్య, బాణోతు బాసు, దండా నర్సింహరావు, పడిశాల గోపయ్య, సంగబత్తుల లక్ష్మారెడ్డి, బత్తుల వీరారెడ్డి, దొనగరి శ్రీనివాసరావు, పాము సెల వ్రాజ్, బోనగిరి రామశేషయ్య, నాలవెల్లి సందీప్, నాచేపల్లి



పిఏసిఎస్ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఖమ్మం డిఎంవో, కూసుమంచి ఏడిఏలు భాద్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, ఎంపిపి వజ్జా రమ్య, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్, డిసిసిబి డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల రైతుబంధు సమితి శాఖమూరి సతీష్, వివిద దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, బాజా నాగేశ్వరరావు, కూరాకుల నాగేశ్వరరావు, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, యెన్నబోయిన శ్రీను, వంగవీటి నాగేశ్వరరావు, గొలుసు రవి, కొండా కనకప్రసాదు, కుండా శ్రీనివాసరావు, కనమల్లపూడి రాము, కోటి శ్రీనివాసరావు, గార్లపాటి నర్సింహరావు, దండా రంగయ్య, జటంగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం

*కామేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలంలో శుక్రవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి కారణంగా భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో వర్షం కురియడంతో పిల్లలు, వృద్దులు, గర్భిణీలు ఉలికిపాటుకు గురయ్యారు. గత కొన్ని రోజులుగా నిత్యం వర్షం కురుస్తుండటంతో రైతులు కోటి ఆశలతో ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు నష్టం వాటిల్లుతుందని ఆందోళన చెందుతున్నారు. అధిక వర్షా తమ



పాలిట శాపంగా మారాయని వాపోయారు. వరుణ దేవుడు కరుణించి శాంతించి తమ పంటలను కాపాడాలని తద్వారా కష్టాల నుంచి గట్టెక్కించాలని వారు ధీనంగా వేడుకుంటున్నారు. కుండపోతగా వర్షం



కురవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో వినియోగదారులు, రైతులు, ప్రజలు, వ్యాపారులు అవస్థలకు లోనయ్యారు. వర్షం కారణంగా బతుకమ్మ సంబురాలకు కూడా కొంత అంతరాయం కలిగింది.

# పోషక విలువలతో ఆరోగ్యవంతమైన బిడ్డకు జననం

*తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గర్భిణీ స్త్రీ ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనివ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూ. కోట్లు ఖర్చు చేసి వారికి పోషక విలువలతో కూడుకునన ఆహారాన్ని స్దానిక అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తుందని ఆమె అన్నారు. జాతీయ పోషణ వారోత్సవాల్లో బాగంగా పిండిప్రోలు అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆద్వర్యంలో సంబురాలు శుక్రవారం నిర్వహించారు. వీటిలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఏసీడీపీవో మాట్లాడుతూ.... గర్భిణీలు పోషఖాలు విలువలతో కూడుకున్న ఆహారం తీసుకుంటే పుట్టే



బిడ్డ ఎంతో ఆరోగ్యకరంగా సాధారణ ప్రసవాలకు అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. ప్రభుత్వం గర్భిణీలకు బాలింతలకు ఎంతో రూ. కోట్లు ఖర్చుచేసి పిల్లల ఆరోగ్యవంతంగా సమాజంలో ఎదిగేందుకు ఖర్చు చేసిందని ఆమె అన్నారు. దీనికి ప్రతి ఒకనకరు లోపం లేకుండా చూసుకోవాలన్నారు. తురుమలాయపాలెం పరిధిలోని అంగన్వాడీ టీచర్లు అవగాహనకల్పించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న పండుగను మహిళలు ఎంత ఉత్సాహంగా బతుకమ్మలు తయారు చేసి ఆటపాటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిండిప్రోలు గ్రామ సర్పంచ్ రాయల నాగేశ్వరరావు, ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు, గ్రామ సెక్రటరీ బాలాజీ, వార్డు మెంబర్ జ్యోతి, పిండిప్రోలు అంగన్వాడీ టీచర్లు కవిత, కేతమ్మ, విజయరాణి, మాధురి తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబురాలు

## ఆకట్టుకున్న సాంప్రదాయ నృత్యాలు

*కామేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*
కామేపల్లి ఎస్సీ కాలనీలో బతుకమ్మ సంబురాలను శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.



ప్రకృతి పూలతో బతుకమ్మలను తయారుచేసి సాంప్రదాయ రీతిలో పాటలు పాడుతూ



నృత్యాలు చేస్తూ సందడి చేసి ఆనందాన్ని పంచుకున్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాడుతూ నృత్యాలు చేశారు. వైభవంగా నిర్వహించిన ఈ బతుకమ్మ వేడుకల్లో చిప్పలపల్లి ఉమా, స్వరూప, చుక్కమ్మ, పుల్లమ్మ, కళ్యాణి,



బుట్టి షాహినా, ప్రియదర్శిని, ప్రియాంక, చిట్టి, జెస్సికా, కీర్తి, చిలుముల హైమావతి, పప్పి, చిప్పలపల్లి పుల్లయ్య, చిప్పలపల్లి రఘుపతి, మార్కపూడి రాంబాబు, చిలుముల వీరబాబు, సురేష్, బుట్టి నాగరాజు, బన్నీ, శ్రీకాంత్, చిలుముల వీరమ్మ పాల్గొన్నారు.




# అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండండి : ఎస్సై

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :*



మండల ప్రజలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వరల శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. వ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సమాజంలో ఎంతో మంది వ్యక్తులు నూతన పరిచయాలు పెంచుకొని కొత్త సంబంధాలను ఎంచుకొని స్నేహం సాగిస్తారని, కానీ అపరిచిత వ్యక్తుల పట్ల పూర్తిగా అప్రమత్తంగా ఉండి వారికి ఏలాంటి ఫోన్ నెంబర్‌లు, వాట్సాప్ నెంబర్లు ఇవ్వడం చేయొద్దన్నారు. అటువంటి వారిని నమ్మి మోసపోవద్దని తెలిపారు. 5వ తేదీన జరగనున్న దసరా పండుగకు ప్రజలు గ్రామాలు వదిలి ప్రయాణాలు చేసేవారు విలువైన వస్తువులు ఇండ్లల్లో పెట్టి వెళ్ళవద్దని సూచించారు. అలాంటి విలువైన వస్తువులు ఉంటే బ్యాంకు లాకర్‌లో పెట్టి లేక వారి ఇండ్లల్లో సొంత వారిని ఇంటి ముందు కాపలా పెట్టి వెళ్ళాలని సూచించారు. ఎవ్వరైనా రాత్రి సమయాల్లో అపరిచిత వ్యక్తులు తిరిగితే పోలీస్ స్టేషన్‌కు సమాచారం తెలపాలని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు నగరాలకు వెళ్ళి షాపింగ్ చేయకుండా ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తారని, వారు చాలా జాగ్రత్తగా వహించాలని వివరించారు. ఎంతో మంది ఆన్‌లైన్ షాపింగ్ చేసి మోసపోతున్నారని వివరించారు. అన్‌లైన్ ద్వారా రుణాలు ఇస్తామని ప్రజలను మోసం చేస్తున్నారని, వారిని ఎట్టి పరిస్దితుల్లో నమ్మవద్దని అన్నారు. బతుకమ్మ ,దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్దలతో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పండుగను జరుపుకోవాలని కోరారు. యువత మద్యానికి గుట్కా, గంజాయిలకు బానిస అవుతున్నారని విలేకరులు ఆయన దృష్టికి తీసుకురాగా వారిపై నిఘా ఉందని, ఏదో ఒక సమయంలో వారిని పట్టుకొని కటకటాల వెనక్కి పంపిస్తామన్నారు.

## ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :*
మండల పరిధిలోని సుబ్లేడ్ గ్రామంలో సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో శుక్రవారం ఫౌర హక్కులపై సదస్సు నిర్వహించారు. తహాశీల్దార్ డి పుల్లయ్య మాట్లాడుతూ ప్రతి పౌరుడు న్యాయ చట్టాలపై అవగాహన ఉండాలని ,ఎస్సీ, ఎస్టీ వారికున్న చట్టాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశంలో కుల నిర్మూలన మారాల్సి ఉందని అన్నారు. భారతదేశంలో ఎన్నో మార్పులు, చేర్పులు జరిగాయని, ఇంకా కొంత మార్పు చెందాల్సిందన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి ఉన్నత చదువులు చదివి మెరుగైన జీవితం కోసం పోరాడాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు ముఖ్యంగా తమ హక్కులను తెలుసుకోవాలని సూచించారు. గ్రామాల్లో దళితులకు ఎక్కడైనా అవమానం జరిగిన శారీరకంగా, మానసికంగా హింసించిన కులం పేరుతో దూషించినా ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటి కేసు నమోదు అవుతుందని గుర్తు చేశారు.

## ఎంసీ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం

*ముదిగొండ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :*



మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన బత్తుల వీరారెడ్డి, పండ్రేగుపల్లి గ్రామానికి చెందిన పాము సిల్వరాజులు నెలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మండలం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం నీడలో అభయాంజనేయ పార్కు

**-భద్రతను గాలికి వదిలిన గుత్తేదారు**
**-అటువైపు తలెత్తిచూడని పంచాయతీ సిబ్బంది**
**-హనుమాన్ విగ్రహం భద్రతపై భక్తుల్లో ఆందోళన**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పట్టణం ముఖద్వారం వద్దే నిర్మించబడిన అభయాంజనేయ పార్కును లీజ్‌కు తీసుకున్న గుత్తేదారు, పార్కు విధి నిర్వహణను పట్టించుకోవాల్సిన పంచాయతీ అధికారుల నిర్లక్ష్యానికి గురవుతుంది. భద్రాచలం పట్టణంలో సుమారు 80వేల జనాభా నివసిస్తున్నారు. వీరుతో పాటు నిత్యం భద్రాచలానికి శ్రీసీతారామచంద్రస్వామివారిని దర్శించుకునేందుకు వందలాది మంది భక్తులు వస్తుంటారు. ఇంతటి ప్రాముఖ్యతను కలిగిన, మున్సిపాలిటీ స్థాయి జనాభా కలిగిన పట్టణానికి ఏకైక పార్కు అభయాంజనేయ పార్కు ఈ పార్కుకు చుట్టూ రక్షణ కవచంగా ఇనుప మెస్‌లను ఏర్పాటు చేసి పార్కులో ఆహ్లాదకరమైన మొక్కలను, పిల్లలను ఆకర్షించే వివిధ రకాల ఆటసా మాగ్రిలను





ఏర్పాటు చేశారు. దీంతో పాటు భద్రాచలాన్ని ఆధ్యాత్మిక పట్టణంగా గుర్తింపుతెచ్చే విధంగా సుమారు 25 అడుగుల ఎత్తులో అభయాంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు. భద్రాచలంకు వచ్చే భక్తుల ప్రతిఒక్కరికి మొదటగా ఆంజనేయస్వామి వారు దర్శనమిస్తారు. అంతటి ప్రాముఖ్యత కలిగిన హనుమాన్ విగ్రహంపై రాగి మొక్కలు పెరుగుతున్నా ఇటు గుత్తేదారు కానీ, అటు పంచాయతీ సిబ్బంది కానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇది గమనించిన హనుమాన్ భక్తులు ఈ మొక్కలు మరింత పెరిగితే విగ్రహం బీటలు పారే అవకాశం ఉందని, తక్షణమే ఇట్టి మొక్కలను తొలగించి విగ్రహానికి రక్షణ కల్పించాలని, లేని సమక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చ రిస్తున్నారు. సుమారు 8 సంవత్సరాల క్రితం ఈ పార్కు నందు వెలసి ఉన్న ఆంజనేయస్వామి వారి విగ్రహానికి రంగులు వేయడం జరిగింది. అప్పటి నుండి శ్రీస్వామి వారి విగ్రహాలు పట్టించుకున్న నాధుడు లేకుండా పోయారు. పార్కుకు చుట్టూ రక్షణ కవచంగా ఏర్పాటు చేసిన ఇనుప మెస్‌లు పూర్తిగా శిథిలమై కూలీపోయినవి. వీటికి తోడు పిచ్చిమొక్కలతో పార్కుమొత్తం శిథిలావస్థకు చేరుకుంటున్నా పట్టించుకునే నాధుడు కరువయ్యారు. దీనిపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి భద్రాచలానికి పిల్లలకు, పెద్దలకు ఆధ్యాత్మికంగాను, ఆటవిడుపుగా ఉన్న ఏకైక పార్కును కాపాడాల్సిందిగా భద్రాచలం వాసులు కోరుతున్నారు.

# ఆయిల్‌ఫెడ్‌లో అక్రమాలకు తావులేదు

**ఎర్రుపాలెం వ్యవహారం కుంభకోణం కాదు**
**పామాయిల్ దిగుమతులు పక్కాగా ఉన్నాయి**
**సమాఖ్యని లాభాల్లో నడుపుతున్నాం**
**ప్రభాతవార్తతో ఆయిల్‌ఫెడ్ ఛైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

ఎర్రుపాలెం ఫ్రూట్ రవాణా వ్యవహారంలో ఏవిధమైన అక్రమాలు లేవని తెలంగాణా ఆయిల్‌ఫెడ్ ఛైర్మెన్ కంచర్ల.రామకృష్ణారెడ్డి అన్నారు. నూతన రైతుసంఘం, జిల్లా ఆడిట్ అధికారులకు ఇచ్చిన లేఖ నేపధ్యంలో జరుగుతున్న వివాదాలపై ఆయన స్పందిస్తూ ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఇందులో ఎలాంటి కుంభకోణం జరగలేదని, ఆ ఫ్రూట్‌కోడ్ అధికారికంగానే ఇచ్చామని, ఐతే ఆ సమయంలో ఆంధ్రాలో మనకు పొరుగున ఉన్న ప్రైవేటు ఫ్యాక్టరీల వారు, మన భూభాగంలోని ఉత్పత్తులను నిబంధనలకు విరుద్ధంగా తరలించుకుపోతున్నప్పుడు మరోదారిలేక, వారి పరిధిలోని ఎఫ్ఎఫ్‌బిని ఇక్కడికి తెచ్చుకోకతప్పలేదన్నారు. నాటి ఈ పర్యవసానాలతో మన దెబ్బకు ఏపి ఫ్యాక్టరీలు దిగివచ్చిన విషయాన్ని కూడా కంచర్ల గుర్తు చేశారు. వారి దుర్మార్గానికి చెక్ పెట్టేందుకు మనమెప్పుడైతే ఈ "పాచిక" వేశామో వారికి పట్టిన దెయ్యం వదిలిందని, ఆ యూనిట్లకు ఇన్‌పుట్‌లేక విలవిల్లాడి, దరిమిలా మనతో ఆ కార్పొరేట్లు సంయుక్త ఒప్పందానికి వచ్చారని, ఒకరి జోన్‌లో మరొకరు జోక్యం చేసుకోరాదని, దొడ్డిదారిన తెలంగాణా ఫ్రూట్‌ని తరలించుకుపోబోమని, వాళ్ళు చివరికి ఇలా దారికి వచ్చారంటే.,ఇది మన సమాఖ్య విజయం కాదా అని ప్రశ్నించారు. అడ్డగోలుగా తెలంగాణా సంపదని దోచుకుపోయిన సందర్భంలో మన అప్పారావుపేట- అశ్వారావుపేట ప్రాసెసింగ్ యూనిట్ల మనుగడ డోలాయమానంలో పడ్డప్పుడు, విధిలేక అత్యవసర "ఇన్‌పుట్స్" నిమిత్తం అదెక్కడిదైనా, ఏ రాష్ట్రమైనా, ఒక్కోసారి ప్రాణావసరం కారణంగా నిబంధనలు అంగీకరించకున్నా..,ముడి పామాయిల్‌ని సమకూర్చుకోకతప్పదని, ఇదే విషయాన్ని తాను గతంలో కూడా చెప్పానన్నారు. "అవును-బరాబర్ కొంటాం" అనే శీర్షికతో కొన్ని పత్రికల్లో తన వాంగ్మూలం కూడా ప్రచురితమైన అంశాన్ని సింహావలోకనం చేసుకున్నారు. పామాయిల్ గెలలే లేకుండా..,రూ.2.5కోట్లు చెల్లిస్తే..,అది అవినీతిగానీ..,సరుకుని కొనుగోలు చేసి దానికి పేమెంట్లు ఇస్తే ఇది కుంభకోణం ఎలా అవుతుందో చెప్పాలన్నారు. అయినా గతంలో ఈ అంశాలు అనేకమార్లు ప్రస్తావనకు వచ్చాయని, పత్రికల్లో కూడా వెల్లడైనప్పుడు తనకుతానుగా ఇందులో ఏవిధమైన లొసుగు లేదనే విషయాన్ని ఆధారంతోసహా ప్రకటించానని, అందువల్ల ఇది పాతదే తప్ప కొత్తగా వచ్చిన సమస్యేమీలేదన్నారు. ఎన్నో ప్రభుత్వరంగ సంస్థలు, మరెన్నో ప్రైవేటు వ్యవస్థలు..,యాజమాన్య వైఫల్యాల కారణంగా.., మూతపడిన సంఘటనలు మునుపెన్నో చరిత్ర తిరగేస్తే ఇప్పటికీ సజీవంగా ఉన్నాయని, కానీ ఈరోజున తెలంగాణా ఆయిల్‌ఫెడ్‌ని సమర్ధవంతంగా విజయపథంలో నడుపుతూ,



లాభాలబాట పట్టించామంటే.., ఇక్కడ ఎంత పారదర్శకత ఉన్నదో గ్రహించాలన్నారు. మన భూభాగంలోని కొందరు రైతు ప్రముఖుల మొబైల్ నెంబర్లను..,ఆంధ్రాప్రాంతంలోని ఓ ప్రైవేటు కంపెనీ గ్రూప్‌లో కూడా పెట్టుకున్నారని, సంయుక్త వాట్సాప్‌గ్రూపుల్లో ఇది కనపడిందని, తానీ విషయాన్ని నిలదీయగా, చివరికి డిలిట్ చేసిన విషయాన్ని కూడా ఛైర్మెన్ రెడ్డి ఉటంకించారు. చాపకిందనీరుమాదిరి పబ్లిక్ సెక్టార్‌ని నిర్వీర్యం చేసే కుట్రలేమైనా జరుగుతున్నాయా అనే సంశయాన్ని కూడా వ్యక్తం చేశారు. సజావుగా సాగుతున్న బండికి అర్ధరహితమైన బ్రేకులు వేస్తే, మనం కూర్చున్న కొమ్మని మనమే నరుక్కున్నట్లు అవుతుందని ఆయన హితవు పలికారు. అందువల్ల మనరైతాంగమంతా పార్టీలు, సంఘాలకతీతంగా సమాఖ్య పురోభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేస్తూ..,తాను ఈ ఫెడరేషన్‌కి ఛైర్మెన్‌గా ఉన్నంతకాలం ఏవిధమైన అక్రమాలకు చోటు ఉండదని భరోసా ఇచ్చారు.



# సిఎం కేసీఆర్ రైతు బాంధవుడు

**-వానాకాలం వడ్లుశ కొనుగోళ్ళు చేస్తాం**
**- ఆందోళన వద్దు : మంత్రి పువ్వాడ అజయ్ వెల్లడి**
**-గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్‌దే : ఎంపి నామా**
**-కేసిఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి : పాలేరు ఎమ్మెల్యే కందాళ**

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్తః**

రైతు సమస్యలు తెల్సిన రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వెల్లడించారు. వానాకాలం వడ్ల కొనుగోళ్ళ విషయంలో రైతులు ఎటువంటి ఆంధోళన చెందవద్దని ఆయన చెప్పారు. శుక్రవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం కమిటీ ఛైర్మన్‌గా నంబూరి శాంత, ఇతర పాలకవర్గం కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సం జరిగింది. అంతకు ముందు మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి నందు పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డికి టిఆర్ఎస్ శ్రేణులు భాణాసంచా కాల్చుతూ, కోలాట దళాలతో, బతుకమ్మలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్ధానిక మార్కెట్ కార్యాలయం ఆవరణ నందు జరిగిన సభలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ కోసం అంకితభావతో పని చేసే వారికి ఖచ్చితంగా పదవులు వస్తాయని ఆయన చెప్పారు. కేసిఆర్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, రైతులకు సంభందించిన అనేక సమస్యలను కేసిఆర్ పరిష్కరించారని ఆయన చెప్పారు. రైతులకు ఇరవైనాలుగు గంటల పాటు కరెంట్ ఇవ్వడంతో పాటు దేశంలో ఎక్కడలేని విధంగా రైతుల అకౌంట్‌లో డబ్బులు వేస్తున్నామని ఆయన చెప్పారు. ఎవరైనా రైతు మరణిస్తే వారి కుటుంబానికి అయిదు లక్షల ఇన్సరెన్స్ పరిహారంను ప్రభుత్వం అందచేస్తోందని ఆయన చెప్పారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ప్రజలు అండగా ఉండాలని ఆయన చెప్పారు. పదవులు భాద్యతగా భావించాలని, వాటికి వన్నె తెచ్చేవిధంగా పని చేయాలని ఆయన చెప్పారు. గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత సిఎం కేసిఆర్‌దేనని ఆయన అన్నారు. కేసిఆర్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఆయన చెప్పారు. పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ మంచి మనసున్న ముఖ్యమంత్రి కేసిఆర్ అని, కేసిఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు మనస్పూర్తిగా ఆశీర్వదించాలని ఆయన చెప్పారు. ఈ సందర్బంగా నేలకొండపల్లిలో పాండవుల గుడిని నిర్మిస్తున్న ముదిరాజ్ కులస్తులకు పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి రూ.10లక్షలు విరాళంగా అందచేసారు. అలాగే, గంగమ్మగుడి నిర్మాణంకు సంభందించి రూ.2లక్షలు విరాళంను ఆయన యావులకు విరాళంగా అందచేసారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, డిసిఎంఎస్ ఛైర్మన్ రాయల శేషగిరిరావు, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, ఖమ్మం మేయర్ నీరజ, జెడ్పీ వైస్‌ఛైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య, పైనంపల్లి పిఎసిఎస్ ఛైర్మన్, డిసిసిబి డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, సిడిసి ఛైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల రైతుబంధు సమితి శాఖమూరి సతీష్, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, నాచేపల్లి పిఎసిఎస్ ఛైర్మన్ తన్నీరు సత్యనారాయణ, వివిద దేవాలయాల ఛైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, బాజా నాగేశ్వరరావు, కూరాకుల నాగేశ్వరరావు, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, యెన్నబోయిన శ్రీను, వంగవీటి నాగేశ్వరరావు, గొలుసు రవి, కొండా కనకప్రసాదు, కుండా శ్రీనివాసరావు, కనమర్లపూడి రాము, కోటి శ్రీనివాసరావు, గార్లపాటి నర్సింహరావు, దండా రంగయ్య, జటంగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు పథకంతో ఆర్థికంగా ఎదగాలి

**ప్రభుత్వవిప్ రేగా**

**మణుగూరు,ప్రభాతవార్త, సెప్టెంబర్30 ః**

అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న దళితబంధు పథకం ద్వారా లబ్ధిదారులు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలంలోని రామానుజవరం గ్రామంలో దళితబంధు ద్వారా మంజూరైన యూనిట్లను ప్రారంభించి మాట్లాడారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ దళితబంధు పథకం అమలుచేస్తున్నార న్నారు. ఆర్థికంగా బలోపేతమయ్యేందుకు దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకం ద్వారా ఒక్క రూపాయి కూడా బ్యాంక్‌లోన్ లింకేజీ లేకుండా రూ.10లక్షలు నేరుగా దళితుల అకౌంట్లలో జమచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీవో వెంకటేశ్వరరావు, మణుగూరు మండల పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, ప్రభుదాస్, అడపా వెంకటేశ్వర్లు, ముద్దంగుల కృష్ణ, పాకాల రమాదేవి, రమ తదితరులు పాల్గొన్నారు.